జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 283 విశాఖపట్నం | శనివారం 10 జూన్ 2023 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

## తనను తిట్టడమే మంత్రుల పని..: చంద్రబాబు



అమరావతి: ఉదయం లేచింది మొదలు తనను తిట్టడం ఏపీ మంత్రులకు పెద్దపని ఏపీ మంత్రులపై టీడీపీ అధినేత చంద్రబాబు సెటైర్లు వేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులకు ఓ నోట్ వస్తుందన్న చంద్రబాబు ఆ నోట్ లో ఉన్నది ఉన్నట్లుగా చదివేస్తారని ఎద్దేవా చేశారు. అనంతరం మంత్రులపై తీవ్ర ఆరోపణలు చేశారు. అక్రమ మైనింగ్ చేసేవాడు మైనింగ్ శాఖ మంత్రి అని, సొంతూరులో పిల్ల కాల్వ తవ్వలేని వ్యక్తి ఇరిగేషన్ మంత్రి అని అన్నారు.నియోజకవర్గంలో పది ఇళ్లు కట్టలేని వాడు హౌసింగ్ మంత్రి, పెట్టుబడులు గురించి అడిగితే కోడి గుడ్డు గురించి చెప్పేవాడు పరిశ్రమల మంత్రి అని ఆరోపించారు. జగన్ కు కోర్టుల్లో అనుకూల తీర్పులు రావాలని యాగాలు చేసే వ్యక్తి దేవాదాయ శాఖ మంత్రి అన్నారు. రైతుబజార్లను తాకట్టు పెట్టేవాడు ఆర్థిక శాఖ మంత్రి, పిల్లల జీవితాలు నాశనం చేసేవాడు విద్యామంత్రి అని చంద్రబాబు మండిపడ్డారు.

# స్పీడు పెంచిన బీజేపీ..

## 18 గంటల్లోనే రెండు భారీ బహిరంగ సభలు



అమరావతి: ఇంకో ఆరు నెలల్లో తెలంగాణ ఎన్నికలు.. ఆ తర్వాత ఆరు నెలల్లో ఏపీ ఎన్నికలు.. సో.. సమయం లేదు మిత్రమా అంటోంది బీజేపీ. తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర బీజేపీ నేతలు వరుస షెడ్యూల్స్ ఫిక్స్ చేసుకుని రాజకీయ వేడిపుట్టిస్తున్నారు. ఏపీలో 18 గంటల్లోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించబోతోంది బీజేపీ. ఈ నెల 10న శ్రీకాళహస్తికి వస్తున్నారు. ఆ తర్వాత రోజే.. అంటే 11న విశాఖకి అమిత్ షా రాబోతున్నారు. ఇక ఈ నెల 15న ఖమ్మం జిల్లాలో అమిత్ షా పర్యటించబోతుండగా.. 25న నాగర్‌కర్నూల్‌లో ల్యాండ్ కాబోతున్నారు నడ్డా. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వాతావరణం తీసుకొస్తున్నారు.నడ్డా పర్యటన నేపథ్యంలో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఇప్పటికే కాషాయమయం అయింది. శ్రీకాళహస్తి ముఖద్వారం నుంచి, రామ సేతు వంతెన, నాలుగుమాఢ వీధులు, పెళ్లి మండపం, బేరి వారి మండపం వరకు కాషాయ జెండాలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తితో పాటు విశాఖ సభలను గ్రాండ్ సక్సెస్ చేసేందుకుపార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో.. బీజేపీ నేతలు స్పీడ్ పెంచారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్నారు. ఇటు తెలుగు రాష్ట్రాలపైనా స్పెషల్ ఫోకస్ పెట్టింది బీజేపీ. అటు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా.. కేంద్ర మంత్రి అమిత్‌షా వరుస పర్యటనలు కాకరేపుతున్నాయి.

## బీసీ నేతలతో విజయసాయిరెడ్డి భేటీ



అమరావతి: వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీ బీసీ విభాగం నేతలతో సమావేశమయ్యారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ అనుబంధ విభాగాల ఇంఛార్జి వి.విజయసాయి రెడ్డి బీసీ నేతలతో సమావేశమయ్యారు. వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ విభాగ రాష్ట్ర జోనల్ ఇంఛార్జిలు, జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ స్థాయిల్లో బీసీ విభాగ కమిటీల నియామకంపై సమీక్షించారు. విభాగ తదుపరి కార్యాచరణపై విజయసాయిరెడ్డి దిశానిర్దేశం చేశారు.

# టిఫా స్కానింగ్‌తో గర్భిణులకు మేలు..

## ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల్లో ఉచితం: మంత్రి రజిని



అమరావతి,: రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రుల్లో గర్భిణులకు అల్ట్రాసౌండ్, టిఫా స్కానింగ్ సేవలు ఉచితంగా అందించబోతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు విడదల రజిని అన్నారు. ఆరోగ్యశ్రీ అమలవుతున్న గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఈ సేవలను శుక్రవారం మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. తొలుత మంత్రి స్కానింగ్ లు చేస్తున్న తీరును స్వయంగా తెలుసుకున్నారు. గర్భిణిలతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారికి పౌష్టికాహార కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతో ఖరీదైన ఈ సేవలను ఇప్పటివరకు రోగులు డబ్బులు చెల్లించి చేయించుకోవాల్సి వచ్చేదని, ఇప్పుడు ప్రభుత్వమే ఈ ఖర్చు భరిస్తుందని తెలిపారు.ఏటా 64వేల మందికిపైగా టిఫా స్కానింగ్ అవసరం ఉంటు-ందని భావిస్తున్నామని, అందుకు దాదాపు 7 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని, ఆ మొత్తాన్ని ఇకపై ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడించారు. వైద్యుడు సిఫారుసు చేసిన ప్రతి ఒక్కరికి టిఫా స్కానింగ్ కూడా ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేస్తారని చెప్పారు. టిఫా స్కానింగ్ ద్వారా జన్యు లోపాలు, శిశువు అవయవలోపాలు, పిండంలో లోపాలు, పిండం ఎదుగుదుల వంటి వాటిని పూర్తి స్థాయిలో ముందే తెలుస్తుందన్నారు. పిండం ఎదుగుదలలో ఏవైనా అనుమానాలున్నా, గర్భిణిల కుటు-ంబ నేపథ్యం, వారి మెడికల్ హిస్టరీ.. ఇలా పలు అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ టిఫా స్కానింగ్ ను వైద్యులు సిఫారసు చేస్తారన్నారు.అల్ట్రా స్కానింగ్ ప్రతి గర్భిణికి రెండు సార్లు చేయాల్సిన అవసరం ఉంటు-ందన్నారు. 2022-23లో ఆరోగ్యశ్రీ కింద 2.32 లక్షల కాన్పులు ఉచితంగా చేశామని, కేవలం గర్భిణి లకు చికిత్స అందించేందుకే రూ.247 కోట్లు- వెచ్చించామని వివరించారు. సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ లాంటి పథకాల ద్వారా గర్భిణులకు నాణ్యమైన ఆహారాన్ని ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమలో ఎమ్మెల్యేలు షేక్ ముస్తఫా, మద్దాలి గిరి, ఆరోగ్యకుటు-ంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, ఆరోగ్యశ్రీ సీఈవో హరీంధర్ ప్రసాద్, కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల ముంగిట ఈడీని ఉసిగొల్పుతున్న కేంద్రం : అశోక్ గెహ్లాట్



జైపూర్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఈడీ దాడులు చేపడుతోందని రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఈడీని కేంద్రం ఉసిగొల్పుతుందని ఆయన పేర్కొన్నారు. సికార్ జిల్లాలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో ప్రశ్నా పత్రం లీకేజీ ఆరోపణలపై రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం ఈడీ సోదాలు చేపట్టిన నేపథ్యంలో గెహ్లాట్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈడీతో పాటు ఇతర కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, దర్యాప్తు సంస్థలు ఒత్తిడి కింద పనిచేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో రాజ్యాంగానికి కాషాయ పాలకులు తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుంటే ఆయా రాష్ట్రాలకు దర్యాప్తు సంస్థలను పంపుతున్నారని దుయ్యబట్టారు.పాలకుల ఒత్తిడికి తలొగ్గి పనిచేయవద్దని తాను దర్యాప్తు సంస్థలను కోరుతున్నానని సీఎం చెప్పారు. బీజేపీ నిత్యం కాంగ్రెస్ రహిత భారత్ గురించి మాట్లాడుతుందని, అయితే గెలుపు ఓటములు ఎలా ఉన్నా దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం తమ బాధ్యతని గుర్తుచేశారు.

## ఉక్రెయిన్‌కు సాయం అందిస్తాం: అమెరికా, బ్రిటన్



వాషింగ్టన్ : రష్యా చొరబాటుకు తిప్పి కొట్టేందుకు గాను ఉక్రెయిన్‌కు సాయం అందిస్తామని అమెరికా, బ్రిటన్‌లు గురువారం ప్రకటించాయి. అట్లాంటిక్ డిక్లరేషన్ కింద ఇరు దేశాలు ఎదుర్కొంటున్న జాతీయ భద్రత, ఇతర ఆర్థిక భద్రతకు అవసరమైన కీలక సాంకేతిక పరిజ్ఞానాన్ని రక్షించేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించనున్నట్లు ప్రకటించాయి. బ్రిటన్ అధ్యక్షుడు రిషి సునక్ గురువారం అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో సమావేశమయ్యారు. ఇరువురు నేతలు వైట్ హౌస్‌లోని ఓవెల్ కార్యాలయంలో చర్చలు జరిపారు. కృత్రిమ మేధస్సు (ఎఐ), క్లీన్ ఎనర్జీ ట్రాన్స్‌మిషన్, మినరల్స్‌కు సంబంధించి పరస్పర సహకారం అందించుకుంటామని ప్రకటించారు. డిక్లరేషన్‌లో భాగంగా ఇరువురు నేతలు యూరోపియన్ యూనియన్‌తో సహా కీలక చర్చలు జరిపారు. ముడిసరుకుల దిగుమతులకు సంబంధించి జపాన్‌తో ఓ ఒప్పందం చేసుకున్నారు. ఉక్రెయిన్ సాయంపై కీలక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. రష్యాపై యుద్ధానికి ఉక్రెయిన్‌కి బ్రిటన్, అమెరికాలు సాయం అందిస్తున్నాయి. ఎఫ్ -16 యుద్ధ విమానాలు అందించడంతో పాటు పైలెట్లకు శిక్షణ ఇస్తామని గత నెలలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్‌కు ఆర్థిక సాయం అందిస్తామని బైడెన్ పునరుద్ఘాటించారు.

## ఇంకా గుర్తించని 82 మృతదేహాలు..

### పొరుగు రాష్ట్రాల సహాయం కోరిన ఒడిశా



భువనేశ్వర్: ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో గత శుక్రవారం మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో చనిపోయిన 82 మంది వ్యక్తుల మృతదేహాలను ఇంకా గుర్తించలేదు. ఎయిమ్స్ భువనేశ్వర్‌లో వీటిని భద్రపరిచారు. అయితే ఈ మృతదేహాల గుర్తింపు కోసం పొరుగున ఉన్న పశ్చిమ బెంగాల్, బీహార్, జార?ండ్ రాష్ట్రాల సహాయాన్ని ఒడిశా ప్రభుత్వం కోరింది. ఆయా రాష్ట్రాల అధికారులతో గురువారం చర్చలు జరిపింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాద మృతుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి బాధిత కుటుంబాలకు అందజేసేందుకు సహకరించాలని పేర్కొంది.కాగా, రైలు ప్రమాద మృతులను గుర్తించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ విజయ్ అమృత కులంగే తెలిపారు. అలాగే మృతదేహాలను గుర్తించేందుకు వచ్చే బాధిత కుటుంబాలకు ఆహారం, వసతి వంటి ఏర్పాట్లు కూడా చేసినట్లు చెప్పారు. ఎయిమ్స్ భువనేశ్వర్‌లో ఉంచిన 162లో 80 మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు అప్పగించినట్లు అక్కడి అధికారులు తెలిపారు. ఇంకా 82 మృతదేహాలను గుర్తించాల్సి ఉందన్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

# నాటి చంద్రబాబు పాలన ప్రజా రంజకం.. నేటి జగన్ పాలన అరాచకం

## తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం.కొండయ్య

## మినీ మేనిఫెస్టో కే ముచ్చెమటలు పట్టాయి.. భవిష్యత్తు తెలుగుదేశం పార్టీదే

## తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



చీరాల, జూన్ 09, ప్రజాపాలన : నాటి చంద్రబాబు పాలన ప్రజా రంజకం అయితే నేటి జగన్ పాలన అరాచకమని, చంద్రబాబు హయాం లో తెలుగుదేశంపార్టీ పాలన నాడు స్వర్ణయుగాన్ని తలపిస్తే, నేటి జగన్మోహన్ రెడ్డి పాలన రాక్షస యుగాన్ని తలపిస్తుందని, తెలుగు దేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం.కొండయ్య అన్నారు.చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశం, తెలుగుదేశం పార్టీ రూపొందించిన మ్యానిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ చర్చా వేదిక కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా పాల్గొని, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్ కార్యాచరణ, పార్టీ పటిష్ఠతకు తీసుకోవాల్సిన చర్యలపై, ఇన్చార్జ్ యం.యం. కొండయ్య దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా యం.యం.కొండయ్య మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే అమలు చేసే, సంక్షేమ పథకాల మినీ మ్యానిఫెస్టోను, ఇటీవల జరిగిన మహానాడులో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విడుదల చేశా రన్నారు.టిడిపి మినీ మేనిఫెస్టో కే వైసీపీ ప్రభుత్వానికి, ఆ పార్టీ నాయకులకు, ముచ్చెమటలు పడుతున్నాయని, భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ దేనన్న ఆత్మ విశ్వాసాన్ని వెలిబుచ్చారు.అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా, పార్టీ విడుదల చేసిన భవిష్యత్తు కు గ్యారెంటీ మ్యానిఫెస్టో ను, విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలదేనన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఖరితో దిగజారిన రాష్ట్ర ప్రగతి, ఆర్థిక పరి స్థితి తిరిగి గాడిన పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యపడుతుందన్నారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వ జనరంజక పాలన కు, నేటి వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు, గల తేడాలను ప్రజలకు వివరిస్తూ, తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకి వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశానుసారం, చీరాల నియోజకవర్గంలో “భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమం చేపడుతున్నామని, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే, ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, సమిష్టిగా కృషి చేసి, రాబోయే ఎన్నికల్లో చీరాల నియోజక వర్గంలో, తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ బికె ద్వారా రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అద్దెకు ఇవ్వబడును : వ్యవసాయ శాఖ అధికారులు




గోకవరం, ప్రజా పలన జూన్ 9, :ఆర్ బికె ద్వారా రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అద్దెకు ఇవ్వబడునని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండల సమావేశం కోరుకొండ ఏ డి ఈ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో హబ్ మేనేజర్ రామ తులసి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి, నాయకులు సుంకర వీరబాబు, ఎండిఓ పద్మజ్యోతి పాల్గొన్నారు. ప్రతి ఆర్ బి కె లో వైఎస్సార్ యంత్ర సేవా పథకం లో రాయితీ పై ఇచ్చిన వ్యవసాయ యంత్ర పరికరాలు, ట్రాక్టర్ రోటోవేటర్ , వరి కోత యంత్రం మొదలగు యంత్ర పరికరాలు అద్దెకు ఇవ్వబడుతాయి అని రైతులకు తెలియచేయడం జరిగింది. అద్దెకు కావాల్సిన రైతులు ఆర్ బికె సిబ్బందిని సంప్రదించాలన్నారు. పిఎం కిసాన్ లో ఇంకా ఇకెవైసి వేయని లిస్ట్ లో ఉన్న రైతులు ఇకెవైసి వేయకపోతే తరువాత విడతల్లో సొమ్ము జమకాదని వ్యవసాయ శాఖ అధికారులు తెలియచేశారు. ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి ఎం టియు 064, స్వర్ణ రకాలు ఆర్ బికె ద్వారా ఇండెంట్ పెట్టండం జరిగిందన్నారు. ముందుగా ప్రతి ఆర్ బికె లోను ఒక వారం లోపు ఎరువులు పెట్టించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు గ్రూప్ లోను బ్లాక్ బోర్డు మీద , ప్రతి రెండు రోజులకు ఒకసారి రైతులు పంట సాగులో తీసుకోవాల్సిన మెళుకువ లు ఆర్ బికె ద్వారా తెలియ చేయడం జరుగుతుందన్నారు. కౌలు రైతులు, స్వంత రైతులు అందరూ వారు వేసే పంట రకం బిల్లులు జాగ్రత్త పెట్టుకుని ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. కాలువలు ద్వారా త్వరగా ఇరిగేషన్ శాఖ నీరు వదులుతున్నారని, ముందుగానే నారుమడి నాట్లు వేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలియచేశారు. కౌలు రైతులందరూ వీఆర్ఓ ద్వారా కౌలు కార్డులు తీసుకుని వారు వేస్తున్న పంట వివరాలు ఆర్ బికె సిబ్బంది ద్వారా ఈ పంట నమోదు చేయించుకోవాలి.అన్నారు.

## తుప్పలతో వెలుగు బాలికల హాస్టల్



గోకవరం, ప్రజా పాలన జూన్ 9: మరో రెండు రోజుల్లో విద్యార్థులతో కళాకళలాడేందుకు సిద్ధంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలతో పాటు ప్రభుత్వం హాస్టల్ అయితే మండల కేంద్రమైన గోకవరం మేజర్ పంచాయతీ పరిధిలోని వీర్లంకపల్లి లో నా వెలుగు బాలికల హాస్టల్లో పరిసరాలు తుప్పలతో దర్శనం ఇస్తుందని, పాములు తిరుగుతున్నాయని పిల్లల భయభ్రాంతులవుతున్నారని విషయం తెలుసుకున్న గోకవరం ఎం పి పి సుంకర శ్రీవల్లి, నాయకులు సుంకర వీరబాబు వేంటనే స్పందించి ఉపాధి హామీ కూలీలతో వెంటనే తుప్పలన్నీ తొలగించమని ఏపీఓకు ఎం పి పి సుంకర శ్రీవల్లి, నాయకులు సుంకర వీరబాబు తెలిపారు. అలాగే వెలుగు బాలికల హాస్టల్లో ప్రహరీ గోడ కూలిపోయిన విషయాన్ని జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు దృష్టికి తీసుకు వెళ్లడం తో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదిక మీద మండల పరిషత్తు నిధులతో ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందని ఎం పి పి సుంకర శ్రీవల్లి, నాయకులు సుంకర వీరబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇందిరా రాణి , వైస్ ప్రెసిడెంట్ అల్లాడ రాంబాబు, రాంప్రసాద్ వెలుగు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రతిపాదనలకు ఆమోదం: జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 09 : జిల్లాలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో విధులు నిర్వహించుచున్న 194 మంది జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ ప్రతిపాదనలను ఆమోదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం ఉదయం కలెక్టర్ మరియు ఛైర్మన్ డి ఎం ఎ సి, అధ్యక్షతన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ రెండవ సమావేశం ఏర్పాటు జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో విధులు నిర్వహించుచున్న ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులను మొదటి విడతగా 301 మంజూరు చేయడం జరిగిందని, ఈరోజు జరిగిన సమావేశంలో రెండవ విడతగా 194 మొత్తం 495 కార్డులు ఇప్పటి వరకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న, ఇప్పటి వరకు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేయని జర్నలిస్టులు ప్రభుత్వ ఉత్తర్వులు 38, తేది 30-3-2023 ననుసరించి ధరఖాస్తు చేసుకొని సదరు ధరఖాస్తులను జిల్లా పౌర సంబంధాల కార్యాలయానికి అందజేయాలని అన్నారు. మొదటి విడత సమావేశంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు సంబంధించిన విషయాలను చర్చించడం జరిగిందని, అందులో భాగంగా అక్రిడిటెడ్ జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి చర్యలు చేపట్టామన్నారు. కేజీహెచ్ డౌన్లో గల డాల్ఫిన్ దయాగ్నాస్టిక్స్ సర్వీసెస్ సెంటరు నందు ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటల నుండి 2023 సంవత్సరంలో అక్రిడిటేషన్ పొందిన అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు(56 పరీక్షలు ) నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రారంబిస్తారని తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకునే అక్రిడేటెడ్ జర్నలిస్టులు కె.జి.హెచ్ వద్ద గల డాల్ఫిన్ దయాగ్నాస్టిక్స్ సర్వీసెస్ నందు 10 వ లేదీ నుండి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రోజుకి 30 మంది చొప్పున వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.కావున అక్రిడిటెడ్ జర్నలిస్టులు తప్పక హాజరు కావాలని , ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు , కన్వీనర్ మరియు మెంబరు వి.మణిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## శివరామపట్నం భూములకు పట్టాలు మంజూరు చేయరూ?: రాష్ట్ర రైతు కూలీ సంఘం




గోకవరం, ప్రజా పాలన జూన్ 9: గోకవరం మండలం కామరాజుపేట పంచాయతీ పరిధిలో శివరామ పట్నం గ్రామంలో సర్వే నంబర్ 36/2A, 34/1, 35/2, 4/1 లో సుమారు 36 ఎకరముల సీలింగ్ భూమి 70 నిరుపేద కుటుంబాలు 20 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వీరికి పట్టాలు మంజూరు చేయాలని శుక్రవారం గోకవరం మండల తహశీల్దార్ శ్రీనివాసరావు కు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు వినతి పత్రం అందజేశారు. తొలుత దేవిచౌక్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సీలింగ్ భూమిని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేసి సాధించుకోవడం జరిగిందని, ఈ భూములకు పట్టాలు మంజూరు చేయాలని గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి ఆఫీసుల చుట్టూ తిరుగుతూ విన్నవించుకున్న ఫలితం లేదన్నారు. ప్రస్తుతం ఈ భూమికి భూస్వాములు, రాజకీయ నాయకులు కన్నేసి పట్టాలు తయారుచేసి, ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇదే జరిగితే ప్రభుత్వ అధికారులపై పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి రమేష్, సహాయ కార్యదర్శి కే సతీష్ , పి.డి.ఎస్.యు. విజృంభణ నాయకులు శ్రీకాంత్, రంపచోడవరం డివిజన్ నాయకులు సురేష్ , గ్రామస్తులు, నిరుపేదలు పాల్గొన్నారు.

## 44 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు



గోకవరం, ప్రజా పాలన జూన్ 9,గోకవరం మండలం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు కు పి.ఎమ్.యస్.ఎమ్.ఎ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.వనజా కుమారి పాల్గొని వచ్చిన గర్భవతులకు వైద్య పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో 44 మంది గర్భవతులు హాజరు కాగా వీరికి అందరికి రక్తపరీక్షలు, 16 మందికి స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈరోజు హాజరయిన గర్భవతులుకు గోకవరం ఎలుకలదిబ్బ ప్రాతంలో నున్న పాస్టర్ డేవిడ్ పాల్ వారి బృంద సభ్యులు పాల్గొని భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. డా.వనజాకుమారి మాట్లాడుతూ ఇటువంటి సేవాకార్యక్రమాలు ప్రజలకు అందించడం ఎంతో ఆనందకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.పి.హెచ్.ఈ. ఓ.రాయుడు, పి.హెచ్.ఎన్ భారతి, హెచ్.వి.సుజాత , హెల్త్ అసిస్టెంట్లు పవన్, రమణ, ఝాన్సీ, మాధవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించే ప్రసక్తే లేదు: తహసీల్దార్



చీరాల, జూన్ 09, ప్రజాపాలన : ప్రజా సమస్యల పరిష్కారంలో, స్పందన అర్జీలను పరిష్కరించటంలో, ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా, సహించే ప్రసక్తే లేదని, రెవెన్యూ అధికారులు, సిబ్బందిని తహసిల్దార్ ప్రభాకరరావు హెచ్చరించారు.చీరాల తహశీల్దార్ కార్యాలయంలో, రెవిన్యూ సిబ్బంది, రెవిన్యూ అధికారులతో, తహసీల్దార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎఫ్.పి.ఓ.యల్.ఆర్, నీటి తీరువా, కౌలు కార్డు లు, స్పందన, భూ సమస్యలు, సర్టిఫికెట్స్, పట్టాదారు పాసు పుస్తకాలు, సర్వే, పొజిషన్ సర్టిఫికెట్స్, హౌసింగ్ కు సంబంధించిన అర్జీలు, పెం డింగ్ లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

## రైతన్న సంక్షేమమే జగన్ ప్రభుత్వ లక్ష్యం: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, జూన్ 09, ప్రజాపాలన : రైతన్న సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని, రైతాంగ శ్రేయస్సుయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని, వారి ఆశయాలకు అనుగుణంగా చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్ లు కృషి చేస్తున్నారని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి స్పష్టం చేశారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో, ఏవో సుమతి అధ్యక్షతన జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశానికి, ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మ న్ రమణారెడ్డి మాట్లాడుతూ, పంట కాలువలు తవ్వించుట, మురుగు కాలువలలో గుర్రపు డెక్కను తొలగించుట, ఇతర రైతుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు.తొలకరిలో భూసారం పెంచుట కు, రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేసేందుకు, ప్రతి ఆర్.బి.కెలలో అందుబాటులో ఉన్నాయని, వైఎస్ఆర్ యంత్ర పరికరాలను, రైతులు సద్వినియోగపరుచు కోవాలని సమావేశంలో కోరా రు.ప్రతి సంక్షేమ పథకాన్ని, అర్హులైన ప్రతి ఒక్క రైతుకి అందించాలని ఆదేశించారు. పలు అంశాలపై సమీక్షించి, పలు సూచనలు చేశారు. సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి సుమతి, నీటిపారుదల శాఖ ఏ ఇ సత్యన్నా రాయణ, డ్రైనేజీ ఏ.ఇ.డానియేలు, పురుషోత్తం, వ్యవసాయ సలహా మండలి సభ్యులు గండూరు వెంకటరావు, తేళ్ళ మోషే, గవిని యానాదిరావు, నల్లబోతు రేఖ, ఆర్బికే అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ వి ఆర్ ను అభినందించిన గోనుగుంట్ల



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 9 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కొత్తగా నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గా నియమితులైన అప్పిశెట్టి వెంకటేశ్వరరావు ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటదని అనే దానికి ఎవిఆర్ నిదర్శనం అని కొనియాడారు. పదవులు పొందిన వారు అందరూ కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్ ఆర్ డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న ఉప్పలపాడు లో జనసైనికులు సమావేశం..

### జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీ దేవి సూర్యచంద్ర



గోకవరం,ప్రజా పాలన జూన్ 9: ఈనెల 14వ తేదీన కత్తిపూడిలో జరిగే వారాహి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు వేలాదిగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తరలి వెళ్ళేందుకు 11వ తేదిన జగ్గంపేట నియోజకవర్గం వారాహి సమన్వయకర్తలు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కోన తాతారావు , వద్రాణం మార్కండేయబాబు సమక్షంలో ఉదయం తొమ్మిది గంటలకు గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో జనసైనికులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీ దేవి సూర్యచంద్ర తెలిపారు. నియోజకవర్గం లోని జనసైనికులు అందరూ కలిసి సమావేశంలో పాల్గొనేందుకు తరలిరావాలని దేవి సూర్యచంద్ర పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్రామ వాలంటీర్ అదృశ్యం



అయినవిల్లి జాన్ 09 ప్రజాపాలన ప్రతినిధి:అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్రామ వాలంటీర్ అదృశ్యం మైనట్లు శుక్రవారం స్థానికులు వెల్లడించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం మడుపల్లి గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ బండారు శ్రీను అదృశ్య మైనట్లు స్థానికులు తెలిపారు. ఈనెల 8న ఇంటి నుంచి బయటకు వెళ్ళిన శ్రీను ఎప్పటికీ తిరిగి రాకపోవడంతో గ్రామస్థులు బంధువులు, స్నేహితులు, పరిచయస్తుల దగ్గర గాలించారు. ఆచూకీ తెలియక పోవడంతో బంధువులు అయినవిల్లి స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు అయినవిల్లి పోలీసులకు తెలియజేయగలరని కోరారు..

## బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు ఇచ్చిన పార్టీ టీడీపీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసరావుపేటనియోజకవర్గ,పట్టణ,మండల,అనుబంధ సంస్థలు కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ....బడుగు,బలహీన వర్గాలకు రాజకీయ గుర్తింపు ఇచ్చిన పార్టీ టీడీపీయేని అన్నారు.పదవులు పొందిన వారు పార్టీ కోసం కష్టపడి చేయాలన్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో,నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేయడమే తమ లక్ష్యమన్నారు.అందుకు వైసీపీ అరాచక పాలన పై ప్రతి ఒక్కరూ సైనికుల్లా పోరాడాలని పిలుపు నిచ్చారు.అక్రమ కేసులకు,బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని పార్టీ మీకు అన్ని విధాల అండగా ఉంటుండన్నారు.తన ఆస్తులు తెగనమ్మి అయినా సరే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశాన్ని గెలిస్తాన్నని డా.చదలవాడ అన్నారు.

### వివాహా రిసెప్షన్ వేడుకలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జూన్ 9 ప్రజా పాలన ప్రతినిధి మండల ప రిధిలో అనేక శుభ కార్యక్రమాలలో శుక్ర వారం మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు మండల ప రిధిలోకొత్త బెల్లంకొండ వారి పాలెం నందు మండలపు శేషగిరిరావుకుమారుడి రిసెప్షన్ వేడుకకు స్థానిక తెదే పా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరా ల సౌమ్య హాజరై ఈ మేరకు నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజే శారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టో విడుదల చేసిన డా.చదలవాడ




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) :మహానాడులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ ప్రిలిమనరీ మ్యానిఫెస్టోను నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు విడుదల చేసారు.ఈ సంధర్భంగా టీడీపీ కార్యకర్తలతో భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టో పై సుధీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా టీడీపీ మ్యానిఫెస్టో కరపత్రాలను పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు.అనంతరం డా.చదలవాడ మాట్లాడుతూ....భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో అమలు సాధ్యమేనని,దీని పై అనుమానాలుంటే వైసీపీ నేతలు తమతో చర్చలకు రావాలని వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు.ట్రైలర్ మ్యానిఫెస్టోకే సీఎం జగన్ కి చెమటలు పడుతున్నాయని,అసలు సినిమా జగన్ కి ముందుందని అన్నారు.వైసీపీ పాలనలో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు.ప్రజల సంక్షేమం,అభివృద్ధి టీడీపీ పాలనతోనే సాధ్యమన్నారు.దేశంలో ఎక్కడ లేని సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని,చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన మేనిఫెస్టో నభూతో నా భవిష్యత్ అని స్పష్టం చేసారు.అసలు దేశంలో సంక్షేమం అనేది మొదలు పెట్టిందే తెలుగుదేశం పార్టీ అని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి రూ.15 వేల చొప్పున తల్లులు ఖాతాలో జమ చేస్తామని,18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు వారికి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు రూ.1500 చొప్పున వారి ఖాతాల్లో వేస్తామనన్నారు.సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని,ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిల ద్వారా సురక్షిత నీరు అందజేస్తామన్నారు.అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ.20 వేల రూపాయలు ఖాతాల్లో వేస్తారని,నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు రూ.3 వేల నిరుద్యోగభృతి ఇస్తామన్నారు.బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామన్నారు.పార్ములా %--%4 తో పేదవాడిని ధనికుడిగా మార్చడమే చంద్రబాబు నాయుడు అంతిమ లక్ష్యం అన్నారు.భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిపెస్టో కరతపత్రాన్ని ప్రతి ఇంటికి పంచి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాలని డా.చదలవాడ కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జూన్ 9 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణంలో ని ఓసి క్లబ్ లో కనగాల రాజు కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకలోశాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీ ర్వ దించి, శుభాకాంక్షలు తెలిపారుగొట్టుముక్కల గ్రామంలో వెంకటేశ్వరరావు కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకలో పాల్గొని చిన్నా రికి అక్షింతలు వేసి ఆశీర్వదించారుఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఓ ప్రైవేటు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 9 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని బి కన్వెన్షన్ హాల్ నందు విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి కుమార్తె ఓణీల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్య క్రమంలో ఆయనతో బాటుగా బలుసుపాడు గురు ధా మ్ వ్యవస్థాపకులు తాత్వికులు గెంటేల వెంకటరమ ణ , ఉదయభానువారి తనయులు నియోజకవర్గ వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సా మి నేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పాల్గొన్నారు

## గంభీరం పంచాయితీ లో రైతు భరోసా కేంద్రం ప్రారంభం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 9:బీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ లో వైస్ ఎంపీపీ బొట్టా రామకృష్ణ ధనలక్ష్మి, ex వైస్ mpp ఉప్పాడ సూరిరెడ్డి, మాజీ సర్పంచ్ బోయి రమణ ఆధ్వర్యంలో ఈ రోజు రైతు భరోసా కేంద్రం మరియు ఆరోగ్య కేంద్రం మరియు ప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి మాజీ మంత్రివర్యులు భీమిలి నియోజకవర్గం శాసనసభ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు బీమిలి నియోజవర్గ ఇంచార్జ్ ముత్యం శెట్టి మహేష్ గారు, జడ్పిటిసి కోరాడ వెంకటరావుగారు, ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు గారు, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం గారు, వైస్ ఎంపీపీ పాండ్రంగి శీను గారు, మండలం ఎంపీటీసీ లు, ప్రెసిడెంట్ లు నాయకులు కార్యాకర్తలు వచ్చి విజయవంతం చేసినందుకు ధన్యవాదములు.

## ప్రధానం అయిన వధువు ఎస్తేరు ను ఆశీర్వదించిన శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, చైర్మన్ రామారావు



అయినవిల్లి జాన్ 09 ప్రజాపాలన ప్రతినిధి: అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం శానపల్లిలంక పంచాయతీలోని గుంట్రువారి గ్రామంలో శుక్రవారం ఉదయం సామాజిక కార్యకర్త మరియు గ్రామ వాలంటీర్ నక్క చంద్రమోహన్ (ఎం ఏ బిఈడి) సోదరి ఎస్తేరు (హిందీ పండిట్ ) నకు ప్రధానం జరిగినది. ఈ ప్రధానానికి స్థానిక పి గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు హాజరై , శనివారం ఉదయం వివాహము కాబోతున్న నూతన వధువు ఎస్తేరును ఆయన ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ జిల్లా నాయకులు మరియు సొసైటీ చైర్మన్ మట్టపర్తి రామారావు, ప్రముఖ ఆన్ లైన్ రిపోర్టర్ నేరేడుమిల్లి వినయ్ కుమార్, స్థానిక ఎంపీటీసీ సభ్యులు పశ్చిమాల సుబ్బారావు స్థానిక గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పితాని వెంకటేశ్వరరావు (పాలపండు) అంబాజీపేట మార్కెట్ కమిటీ సభ్యులు పట్టా జగన్ అయినవిల్లి వినాయక టెంపుల్ పాలకవర్గ సభ్యులు రెడ్డి గన్నిరాజు, గుంట్రు దొరబాబు (టీచర్) స్మార్ట్ లేబరేటరీ సంస్థ మేనేజర్ నేరేడుమిల్లి ప్రసాద్, మీసేవ యూనియన్ నాయకులు యాళ్ళ శ్రీనివాస రావు,,పితాని కుమారస్వామి, మాజీ వైస్ ప్రెసిడెంట్ కుంచె సత్యనారాయణ, నక్క నాగేంద్ర, నక్క పెద్ద,యల్లమంచిల దుర్గ రామ్ గ్రామ రెవెన్యూ, పంచాయతీ అధికారులు మరియు నక్క రాంబాబు, పవన్, ధర్మ, వాలంటీర్లు స్టాప్,సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ డోనర్ కావాలి




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 9: అనిల్ నిరుకొండ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ లో పరిస్థితి దారుణంగా ఉంది ప్రస్తుతం వేసవికాలం వచ్చిందంటే రక్త కొరత ఎక్కువగా ఉంటుంది పేషెంట్లుదూరం సుదూర ప్రాంతాల నుంచి ఎక్కువగా ఒరిస్సా ఛతిస్గడ్ ఇచ్ఛాపురం శ్రీకాకుళం వచ్చే వారే ఎక్కువగా శాతం వారికి స్థానికంగా స్నేహితులు బంధువులు లేకపోవడం వల్ల దగ్గరలో ఉన్న స్వచ్ఛంద సంస్థలను ఆశ్రయిస్తున్నారు దాని ద్వారా వేరే బ్లడ్ బ్యాంక్ నుంచి గాని బ్లడ్ తీసుకొని వస్తే ఎక్కించమని బ్లడ్ డోర్ కావాలని డిమాండ్ చేస్తున్నారు అలాగే బ్లడ్ స్టాక్ బోర్డు మెయిన్టెన్ తొమ్మిదో తారీఖు అయినప్పటికీ కూడా ఇంకా 5వ తారీఖు మెయింటైన్ చేస్తున్నారు ఇలా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు దీంతో రోగులు, కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు ఇలాంటి వాటి మీద అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి అని స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు.

## ఎన్నికల హామీల్లో 99.5% అమలు చేశాం: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూన్ 9 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని నందలూరు గ్రామంలో శుక్రవారంగడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పనితీరును వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఇచ్చిన వాగ్దానాలు వి స్మరించి మోసం చేస్తే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చా రని ఆ వివరాలతో ప్రజల ముందుకు సగర్వంగా వస్తు న్నామన్నారు. అందిస్తున్న పాలనను తెలిసేలా ప్రతి ఏటా కరపత్రాలు ముద్రించి మరీ ప్రజల ముందుకు పంపుతున్నారని తెలిపారుసంక్షేమ పథకాలు మాత్ర మే కాదని అభివృద్ధి కూడా చేసి చూపుతున్నామని చెప్పారు. అభివృద్ధి-సంక్షేమమే ఎజెండాగా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు నామినేటెడ్ పదవుల్లో 50% రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంచి మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారుఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డై రెక్టర్ షహనాజ్ బేగం, మండల పార్టీ కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, గ్రామ సర్పంచ్ కత్తి తిరుపతిరావు, ఏ లూరు సురేష్, జూపూడి కోటేశ్వరరావు, మర్రి గోపి, జూపూడి జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 10, జూన్ 2023

## అదుపులేని వినియోగమే అసలు సమస్య

భారత్‌కు, వచ్చే నెల ప్రత్యేకమైనది. అవును, జూలైలో, జనాభా విషయంలో మనం చైనాను అధిగమించబోతున్నాం. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి ధ్రువీకరించింది. ప్రస్తుతం చైనా జనాభా 145 కోట్లుగా ఉన్నది. భారత్ జనాభా త్వరలోనే ఆ స్థాయికి చేరుకుని, అధిగమించనున్నది. మరి కొద్ది రోజులలో ఈ మహా మార్పు సంభవించనున్నది. సరే, ప్రపంచ అగ్రగామి కానున్న జన భారతం పర్యావరణంపై ఎటువంటి ప్రభావాన్ని చూపనున్నది? నేను పదే పదే అడిగే ఈ ప్రశ్నను ఇప్పుడు ప్రత్యేకించి మరీ అడుగుతున్నాను. పెరుగుతున్న జనాభా మనుగడకు మరిన్ని వనరులు అవసరం. జనాభా పెరుగుదల పర్యావరణ విధ్వంసానికి దారి తీస్తుందని భావించనవసరం లేదు. ఎందుకంటే ఇంచుమించు 37 కోట్ల జనాభా మాత్రమే ఉన్న అమెరికా, రెండున్నర కోట్ల జనాభా మాత్రమే ఉన్న ఆస్ట్రేలియా భారత్ కంటే పర్యావరణంపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతున్నాయి. ఆయా దేశాలు ఉపయోగించుకుంటున్న జీవ వనరులను గణించిన 'ఎర్త్ ఓవర్ షూట్ డే' అనే బృందం ఒకటి ఇలా అంచనా వేసింది: ఈ ధరిత్రిపై ఉన్న ప్రతి ఒక్కరూ అమెరికన్‌లా జీవించాలంటే ఐదు భూగోళాలు అవసరమవుతాయిబీ ఒక ఆస్ట్రేలియన్‌లా జీవించాలంటే 4.5 భూగోళాలు అవసరమవుతాయిబీ ఒక భారతీయుడులా జీవించాలంటే మన భూగోళంలో 0.8 శాతం భాగం సరిపోతుంది!తక్కువ జనాభా ఉన్న దేశాలే వాతావరణంలోకి భారీ పరిమాణంలో కార్బన్ డై ఆక్సైడ్‌ను ఉద్గారిస్తూ మానవాళి మనుగడకు ముప్పును ముమ్మరం చేస్తున్నాయి. చెప్పవచ్చిందేమిటంటే పర్యావరణ సమస్యలకు జనాభా పెరుగుదల నేరుగా కారణం కాదు. దేశ ప్రజల వినియోగ రీతులే పర్యావరణ శిథిలత్వానికి దారి తీస్తున్నాయి. సంపన్న దేశాల వినియోగంతో పర్యావరణానికి జరుగుతున్న హాని తీవ్రంగా, విస్తృతంగా ఉంటోంది. భూమి, నీరు, అడవులు మొదలైన సహజ వనరులను అవి అపరిమితంగా ఉపయోగించుకుంటున్నాయి. శిలాజ ఇంధనాలను ధనిక దేశాలు వాడుకొంటున్న తీరు తెన్నుల వల్లే భూ తాపం పెరిగిపోతోంది. మరి సంపన్న దేశాలలో గాలి స్వచ్ఛంగా ఉన్నట్టు కనిపించడానికి కారణమేమిటి? వాయు కాలుష్యాన్ని సమర్థంగా ఎదుర్కోగల అధునాతన సాంకేతికతలను అభివృద్ధి పరచుకోవడమే. అలాగే సంపన్న దేశాలలో ఆవాసమూ, వ్యవసాయమూ లేని ప్రదేశాలు చాలా విస్తృతంగా ఉండడం వల్లే వారి నివాస ప్రాంతాలు భద్రంగా ఉన్నాయనే వాదన ఒకటి ఉన్నది. ఇది నిజం కాదు. తమ తమ నివాస ప్రాంతాలలోని సహజ వనరులను అవి అపరిమితంగా వాడుకుంటున్నాయి. ఫలితంగా అడవులు తరిగిపోతున్నాయిబీ భూసారం క్షీణించిపోతోందిబీ జల వనరులు కలుషితమవుతున్నాయి. పేద దేశాలూ తమ స్థానిక వనరులను విచక్షణా రహితంగా వినియోగించుకుంటున్నాయి. ఇప్పటికే నరికివేసిన అడవులు, బీడువారిన భూములను, కాలుష్య జలరాశులపై పేద దేశాల గ్రామీణ ప్రాంతాల వారు ఆధారపడుతున్నారు. పర్యావరణ విధ్వంసం ఇంత స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ పర్యావరణంపై ఆ దేశాల సంయుక్త ప్రభావం సంపన్న సమాజాలు నెరపుతున్నదానికంటే తక్కువే. పర్యావరణంపై భారత జనాభా ప్రభావం వాస్తవానికి తక్కువే. కారణమేమిటి? భారత ప్రజలు పేదవారుకావడమే. పేదరికం వల్లే వారు పొదుపుగా జీవించడం నేర్చుకున్నారు. అయితే మనం సంపన్నులం అవుతున్న కొద్దీ ప్రపంచ మధ్యతరగతి ప్రజల జీవన శైలిని అలవరచుకోవడానికి ఏ మాత్రం సంకోచించడం లేదని చెప్పక తప్పదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే అమెరికన్ జీవన శైలికి మనం వెంపర్లాడుతున్నాం. సంపద్వంత జీవితానికి, ఆధునికతకు ఆ జీవన శైలినే ఒక ప్రమాణంగా భావిస్తున్నాం కదా. సంపన్న దేశాల మధ్యతరగతి ప్రజల వలే మనమూ అనారోగ్యకరమైన వినియోగ రీతులను అలవరచుకోకపోయినా, మన జనాభా అధికం గనుక పర్యావరణంపై మనం నెరపే ప్రభావం తక్కువగా ఉండబోదు. ఆదాయాలు పెరుగుతున్న కొద్దీ వ్యర్థాల ఉత్పత్తి కూడా పెరిగిపోతోంది. మన వీథులు చెత్తా చెదారంతో నిండిపోతుండడమే ఇందుకొక తార్కాణం.. అలాగే వాయు కాలుష్యం కూడా పెరిగిపోతోంది. పెరుగుతున్న ఆదాయాలతో అత్యధికులు పూర్తిగా సొంత వాహనాలను సమకూర్చుకుంటున్నారు. ఆ వాహనాలను మెరుగైన సాంకేతికతలతో రోజూ కాలుష్య కారకం కానివిగా చేసినప్పటికీ వాటి సంఖ్యాధిక్యత కాలుష్యం పెరుగుదలకు విశేషంగా దోహదం చేస్తోంది. కనుక, మనం మూడు అంశాలపై దృష్టిని కేంద్రీకరించాలి. అవి: జనాభా పెరుగుదలను అదుపులో ఉంచడమెలా?బీ ఈ జనాభా లబ్ధి (ఒక దేశంలో పని చేసే వయసు ఉన్న జనాభా పెరగడం వల్ల సమకూరే ఆర్థిక వృద్ధి)ని ఎలా ఉపయోగించుకోవాలి? (ప్రతీ మానవుడూ ఒక అద్భుత జీవి, ఒక విలువైన ఆస్తి అనడంలో సందేహం లేదు)బీ మన జనాభా పెరుగుతున్న కొద్దీ, మిగతా ప్రపంచం వలే స్వయం వినాశక రీతిలోకి పోకుండా ఉండేందుకు మనమేమి చేయాలి? మొదటి ప్రశ్నకు సమాధానం సాపేక్షంగా స్పష్టమే: భారత్ ఇప్పటికే తన 'జీవితకాల సంతాన సాఫల్య రేటు' (టోటల్ ఫెర్టిలిటీ రేట్)లో తగ్గుదలను చూస్తోంది. బిహార్, జార?ండ్, మణిపూర్, మేఘాలయ, ఉత్తరప్రదేశ్‌లు మాత్రమే ఇందుకు మినహాయింపు. జననాల రేటు విషయంలో దేశసగటు కంటే అధిక సంతానోత్పత్తి రేటును ఈ రాష్ట్రాలు కలిగివున్నాయని ఇటీవలి 'జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే' వెల్లడించింది. ఈ రేటు 'రీప్లేస్‌మెంట్ లెవల్ కంటే తక్కువకు పడిపోయింది (జనాభా సంఖ్య స్థిరంగా కొనసాగడానికి సరిపడా ఉండే కొత్త జననాల స్థాయిని 'రీప్లేస్‌మెంట్ లెవల్'గా పిలుస్తారు). ప్రస్తావిత రాష్ట్రాలలో ప్రతీ మహిళ ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలకు జన్మనివ్వడం ఇప్పటికీ పరిపాటిగా ఉన్నది!బాలికలు విద్యావంతులు అయినప్పుడు, మహిళలకు ఆర్థిక సాధికారిత, ఆరోగ్య, ఆర్థిక భద్రత ఉన్నప్పుడు సంతానోత్పత్తి రేటు తగ్గుతుందనేది అందరికీ తెలిసిన విషయమే. పిల్లలను కనాలా, వద్దా అనే విషయమై నిర్ణయం తీసుకునే అధికారం మహిళలకు మాత్రమే ఉండాలి. అది మహిళల పురోగతిని సూచిస్తుంది. సరే, జనాభా లబ్ధి విషయానికి వద్దాం. విద్యతో ముడివడివున్న అంశమిది. విద్యాహక్కు మరింత మందికి సమకూరేలా మనం చూడవలసిన అవసరమున్నది. ఇక చివరగా పర్యావరణ భద్రత చాలా ముఖ్యం. అయితే ఇది చాలా కష్టతరమైన విషయం. ప్రపంచ వ్యాప్తంగా మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు వినియోగదారీ మనస్తత్వంతో వినూత్నంగా ఉంటున్నాయి. ఈ వాస్తవాన్ని విస్మరించలేము. మార్కెట్ శక్తులు ప్రపంచవ్యాప్తంగా వినియోగదారుల జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాయి. సుఖసంతోషాలతో కూడిన నివాసయోగ్యమైన ధరిత్రిని మనం కోరుకుంటున్నాం. ఈ విషయమై మనం తక్షణమే, సమగ్రంగా చర్చించాల్సిన సమయమాసన్నమయింది.

### విద్యా సంక్షోభానికి తార్కాణం...

# తెలంగాణ వర్సిటీ వివాదం!





నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయం గత రెండేళ్లుగా వార్తల్లో నానుతుంది. మరీ ముఖ్యంగా నెలరోజుల నుంచి ప్రభుత్వంలోని విద్యాశాఖ, యూనివర్సిటి వైస్‌చాన్సలర్ వైరి వర్గాలుగా మారి పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. పాలక మండలి సమావేశాలు, రిజిస్ట్రార్ నియామకం ప్రధాన వార్తలుగా పత్రికలలో పతాక శీర్షికలు అవుతున్నాయి. ఇది కేవలం ఆ యూనివర్సిటి సమస్యగా భావించి పౌరసమాజం, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు మౌనంగా ఉన్నట్లు తోస్తుంది. ఇది ఎంతమాత్రం ఆ యూనివర్సిటి సమస్య కాదు, మొత్తంగా తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్య సంక్షోభానికి ఇదొక వ్యక్తీకరణ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత యూనివర్సిటీల వీసీల నియామకంలో తీవ్ర జాప్యం జరిగింది. 2014 సంవత్సరంలో పూర్వపు వీసీల కాలపరిమితి తీరిపోతే రెండు సంవత్సరాల వరకు ఐఏఎస్ ఆఫీసర్లు ఇంచార్జి వీసీలుగా విశ్వవిద్యాలయాల పరిపాలన నత్తనడకన సాగింది. 2016లో మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో వీసీల నియామకం జరిగి వీరి కాలపరిమితి 2019తో ముగిసింది. మళ్లీ ఇంచార్జి వీసీల పాలనతో ఉన్నతవిద్య ఎదుగు బొదుగు లేకుండా సాగింది. రెండేళ్ల తర్వాత 2021 మే నెలలో పూర్తికాలపు వీసీల నియామకం జరిగింది. తెలంగాణ విశ్వవిద్యాలయానికి కూడా అప్పుడే ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన సీనియర్ ఆచార్యుడు రవీందర్ గుప్తాను వీసీగా ప్రభుత్వం నియమించింది. సెర్చ్ కమిటి ప్రతిపాదన, ఇంటలిజెన్స్ రిపోర్ట్స్ ఆధారంగా వీసీలను నియమించడం ప్రభుత్వానికి ఉండే ఆనవాయితి. ఈ వడపోతనంతా దాటుకొని ప్రొఫెసర్ రవీందర్ గుప్త వీసీగా నియమించబడ్డాడు. ఆయన వీసీ అయ్యాక అదే విశ్వవిద్యాలయంలో సీనియర్ ప్రొఫెసర్ అయిన కనకయ్యను రిజిస్ట్రార్‌గా నియమించారు. రిజిస్ట్రార్ నియామకం విశ్వవిద్యాలయం పాలక మండలి (ఈసీ) ఆమోదంతో జరుగుతుంది. ఒక వేళ ముందస్తుగా రిజిస్ట్రార్ నియామకం జరిగినా తొంభై రోజులలోపు పాలక మండలి ఆమోదం తీసుకోవాలని తెలంగాణ విశ్వవిద్యాలయం చట్టం చెబుతుంది. ఆ తర్వాత జాయింట్ రిజిస్ట్రార్ పేరు మీద రిజిస్ట్రార్ నియామక ఉత్తర్వు వెలువడుతుంది. ఏ యూనివర్సిటీ పాలకవర్గానికైనా వీసీ ఛైర్మన్‌గా, రిజిస్ట్రార్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. పాలకవర్గంలో ప్రభుత్వ ప్రతినిధులుగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, ఉన్నత విద్యాశాఖ కమీషనర్ మరికొందరు విద్యావేత్తలు కలిపి మొత్తం పదమూడు మంది సభ్యులుగా ఉంటారు. సభ్యులందరికి సమాన హోదా ఉంటుంది. ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే ప్రశ్న తలెత్తకూడదు. కానీ ఒక ఐఏఎస్ ఆఫీసర్ వీసీలతో సహా మిగతా పాలకవర్గం సభ్యులను తటస్థం చేసి ఒక్కరే చక్రం తిప్పుతున్నట్లు అనేక విమర్శలు వస్తున్నాయి. ఐఏఎస్ అధికారి ముందస్తు అనుమతి తోటే పాలకవర్గం ఎజెండాను వీసీలు తయారుచేసి తర్వాత నామమాత్రంగా జరిగే ఈసీ అనుమతి తీసుకునే అనివార్యతలోకి వీసీలను ఆ అధికారి నెడుతున్నట్లుగా పరిణామాలను బట్టి అర్థమవుతుంది. తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కనకయ్య నియామకానికి ఆమోదం కోసం వీసీ రవీందర్ గుప్త ఈసీలో ప్రతిపాదన పెడితే ఈసీకి కార్యదర్శిగా వ్యవహరించే కనకయ్యను అవమానకరంగా బయటకు పంపించి ఆయన నియామకానికి ఆమోదం ఇవ్వకుండా సదరు ఐఏఎస్ అధికారి తన అభిప్రాయమే మొత్తం ఈసీ అభిప్రాయంగా మినిట్స్‌లో నోట్ చేయించి ఉత్తర్వును జారీ చేయించాడు. ప్రొఫెసర్ కనకయ్యను తొలగించాక తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఐదుగురు రిజిస్ట్రార్లు మారారు. ఈ క్రమంలోనే వీసీ రవీందర్‌గుప్తకు విద్యాశాఖకు మధ్య వివాదం మొదలయింది. ఇరవై నెలలుగా అనేక వివాదాలకు నిలయంగా మారిన విశ్వవిద్యాలయం మీద శ్రద్ధ పెట్టని రాజకీయ నాయకత్వమూ, ఉన్నత అధికారులు వీసీకి ప్రతికూలంగా పత్రికా ప్రకటనలు ఇచ్చారు తప్ప లిఖిత పూర్వకంగా ఆదేశాలు ఇవ్వలేదు. ఇప్పుడు తిరిగి ప్రొఫెసర్ కనకయ్యను వీసీ, రిజిస్ట్రార్‌గా నియమించగానే విద్యాశాఖ అధికారుల నుంచి కనకయ్య నియామకం చెల్లదని ప్రొసీడింగ్ వచ్చింది. మధ్యలో ఇంతమంది రిజిస్ట్రార్లు మారినప్పుడు కానీ, వీసీ అకారణంగా కొందరు ప్రొఫెసర్లను సస్పెండ్ చేసినప్పుడు కానీ, నోటీస్‌లు ఇచ్చి మానసికంగా వేధించినప్పుడు కానీ, యూనివర్సిటీ నిధుల వినియోగంలో జరిగిన అవకతవకల సందర్భంలో కానీ, హేతుబద్ధత లేని తాత్కాలిక నియామకాలు జరిగినప్పుడు కానీ స్పందించకుండా మౌనంగా ఉన్న విద్యాశాఖ అధికారులు కనకయ్య విషయంలో మాత్రం ఇరవై నాలుగు గంటలు గడవక ముందే స్పందించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తాను దళితుడిని కావడం వలననే అధికారులు పలుమార్లు అవమానిస్తున్నారని వ్యక్తమవుతున్న కనకయ్య ఆవేదనను నిజమనుకునే ప్రశ్నకు ఎవరు సమాధానం చెప్పాలి? ఈ విశ్వవిద్యాలయంలో ఇంతటి వివాదం జరుగుతుంటే విద్యాశాఖమంత్రి నుంచి కనీస స్పందన లేదు. ఏదైన ఒక ప్రభుత్వ శాఖలో సమస్య వస్తే, వివాదం ఏర్పడితే, అవినీతి జరిగితే సదరు శాఖకు సంబంధించిన మంత్రి వెంటనే స్పందించడం పార్లమెంటరీ సంప్రదాయం. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పేపర్ లీకేజీ సందర్భంలో ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రులు రాజీనామా చేసిన చరిత్ర మనకు ఉంది. మొన్నటికి మొన్న గ్రూప్-1 పేపర్ లీకేజీ విషయంలో మంత్రిగా కేటీఆర్ మాట్లాడారే కానీ అధికారులు నోరు విప్పలేదు. మరి తెలంగాణ యూనివర్సిటీ విషయంలో మాత్రం మౌనం ఏలా? అధికారుల అతి జోక్యం ఎందుకు? మనందరికి తెలియవలసిన ఒక సంఘటన తెలంగాణ యూనివర్సిటీలో జరిగింది. తెలంగాణ పునర్నిర్మాణంలో రచయితగా, పరిశోధకుడిగా విశేష కృషి చేసిన డా. బాలశ్రీనివాస మూర్తి ఈ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకి, మరికొందరికి ఇటీవలనే ప్రొఫెసర్‌గా ప్రమోషన్ ఇస్తూ నిపుణుల కమిటీ నిర్ణయించింది. అయితే వీరి ప్రమోషన్లను పాలకవర్గం ఆమోదించాలి. కానీ గత నెలలో జరిగిన ఈసీ వీటిని ఆమోదించలేదనే వార్తను పత్రికలో చూసి తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. అనంతరం యూనివర్సిటీకి వెళ్లటానికి ప్రయాణమై గుండెపోటుతో మరణించాడు. తెలంగాణ సమాజానికి లభించిన ఈ అరుదైన సాహిత్య పరిశోధకుడు అర్థాంతరంగా నిష్క్రమించడానికి కారణం విద్యాశాఖ అధికారులా? వీసీనా? ఈ ప్రశ్నకు సమాధానం ఎవరు చెప్పాలి. బాలశ్రీనివాసమూర్తి ఒంటరి కుటుంబానికి ఆధారం ఎవరు? ఈ దుస్థితి ఒక్క తెలంగాణ యూనివర్సిటీలోనే లేదు. కొన్ని మినహాయింపులతో అన్ని విశ్వవిద్యాలయాలు అనేక సమస్యలను, సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ఐఏఎస్ అధికారుల అవాంఛనీయ జోక్యం వలన విశ్వవిద్యాలయాలు తమ స్వయం ప్రతిపత్తిని కోల్పోయి ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. గత పాలకులు ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యను సంక్షోభంలోకి నెట్టి, విద్యార్థులు అనివార్యంగా కార్పొరేట్ విద్య వైపు మొగ్గు చూపేలా ప్రభుత్వ విధానాల రూపకల్పన చేసారు. ఇవ్వాళ్టి సందర్భంలో కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు సంక్షోభంలోకి ప్రవేశిస్తున్నాయంటే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు మార్గం సుగమమైనట్లేనని కొత్తగా చెప్పనక్కర్లేదు. కనుక తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలోనైనా విద్యారంగం పట్ల ప్రభుత్వానికి స్పష్టమైన విజన్, మిషన్ ఉండేటట్లు సమాజం ఒత్తిడి చేయవల్సి ఉంది. చైతన్యం పొందిన తెలంగాణ పౌర సమాజం మౌనంగా ఉంటే తక్కువ కాలంలోనే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కనుమరుగుకాక తప్పదు. ఫలితంగా ఇప్పుడిప్పుడే ఉన్నత విద్యలోకి ప్రవేశిస్తున్న మార్జినలైజడ్ సెక్షన్స్‌కు నాణ్యమైన విద్య దూరమవుతుందనే ఎరుక మనందరికీ ఉండాలి.

# ఇవేమి హత్యలు?

ఫిలిప్పీన్స్‌కు ఏడాది కిందటి దాకా అధ్యక్షుడిగా ఉన్న రొడ్రిగో దుతెర్తె మాదకద్రవ్యాల అదుపు పేరుతో ఎన్ని వేల మందిని హత్య చేయించాడో లెక్కలేదు. రుజువులు అక్కరలేదు, అనుమానితుడి ఆనవాళ్ల నిర్ధారణా అక్కరలేదు, చంపాలని అనిపిస్తే చాలు చంపేయడమే. అర్ధరాత్రుళ్లు మనీలా నగరంలో స్వయంగా గస్తీ తిరుగుతూ ఆయన కూడా డ్రగ్స్ దందాలలో తిరిగే కుర్రవాళ్లను చంపిపారేసేవాడు. అతను ఫిలిప్పీన్స్‌ను పాలించిన కాలం 2016 నుంచి 2022 దాకా. ప్రపంచమంతా ఇటువంటి జనరంజక నియంతలు, చట్టాలను ఖాతరు చేయని చండశాసనులు చెలరేగిపోతున్న కాలం. ఎంతటి అణచివేత చేసినా, ప్రజలు పాలకులకు జేజేలు కొట్టిన కాలం. ఆదిత్యనాథ్ యోగికి కూడా దుతెర్తె లాగా ప్రసిద్ధి పొందాలని ఉందేమో అనిపిస్తుంది. శ్రీరాముడిని తుపాకిరాముడిగా ఊహించుకోవడం తెలుగు సినిమాలకు సాధ్యపడుతుందేమో కానీ, రాజకీయ సామాజిక రంగాలలో అటువంటి కల్పన కూడా ప్రమాదకరమే! కానీ, సర్వసంగ పరిత్యాగి వలె కాషాయాంబరధారి అయిన యోగి పిస్టల్ పట్టుకుని కులాసాగా పోజిచ్చే వ్యంగ్య చిత్రాలు అనేకం వచ్చినా ఆయన ఆగ్రహించకపోగా, దానినొక ప్రశంస వలె ఆనందించారు. అభిరాముడిని, ఆనందరాముడిని ఆరు పలకల కండలతో భీకరబలశాలిగా చిత్రించే రోజులు వచ్చినప్పుడు, సాధువుల పాలనలో నిర్దాక్షిణ్యత పెరిగిపోవడాన్ని అర్థం చేసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లో మాఫియా, గూండా సంస్కృతి మీద యోగి యుద్ధం చేస్తున్నానంటున్నారు. ఈ ఆరేళ్ల పాలనలో వేలాది ఎన్‌కౌంటర్లు జరిగాయి. నూటాయాభై మందికి పైగా గ్యాంగ్‌స్టర్స్ ఈ ఎన్‌కౌంటర్లలో చనిపోయారు. యోగి మొదటి హయాంలో, అంటే 2017 నుంచి 2022 మధ్యలో 41 మంది పోలీసు కస్టడీలోనే మరణించారు. చట్టాలను, నియమాలను ఖాతరు చేయకుండా తాననుకున్నదే న్యాయం అన్న రీతిలో యోగి వ్యవహరిస్తున్న తీరుకు దేశవ్యాప్తంగా అభిమానులున్నారు. ఎన్‌కౌంటర్ హత్యలు జరిగినప్పుడల్లా జయజయ ధ్వానాలు చేసేవారున్నారు. ఆయన కాఠిన్యమే దేశాన్ని భద్రంగా ఉంచుతుందని గట్టిగా నమ్మేవారున్నారు. గుజరాత్‌లో కూడా 2002 అనంతర పరిణామాలలో వరుసగా ఎన్‌కౌంటర్లు జరిగేవి. ఇతర రాష్ట్రాల నుంచి కూడా నిందితులను తరలించుకువచ్చి గుజరాత్‌లోనే విచారణలు జరిపేవారు. పెద్ద పెద్ద కుట్రకేసులు రూపొందేవి. బహుశా, మోదీ అడుగుజాడల్లో, ఆయనను మించిన ఆచంట మల్లన్నవలె యోగి వ్యవహరిస్తున్నాడా? నియంతృత్వ జనరంజకత్వానికి గిరాకీ పెరుగుతున్నందున, లక్నో నుంచి ఢిల్లీ మరింత చేరువ అయినందున, యోగి ఆ మార్గంలో పయనిస్తున్నారా? బుధవారం నాడు లక్నోలో ఒక కేసు విచారణ కోసం జైలు నుంచి పోలీసు భద్రతతో వచ్చిన సంజీవ్ మహేశ్వరి అలియాస్ జీవా అనే ఒక నిందితుడిని, కోర్టు ఆవరణలోనే నల్లకోటు ధరించిన దుండగుడొకడు కాల్చి చంపాడు. ముక్తార్ అన్సారీ అనే రాజకీయ, మాఫియా నాయకుడి అనుచరుడు ఈ జీవా. అనేక హత్య కేసులలో ముద్దాయి. రెండు నెలల కిందట అతిఖ్ అహ్మద్‌ను, అతని సోదరుడిని పోలీసుల సంరక్షణలోనే పాత్రికేయులుగా అభినయించిన దుండగులు ఒక ఆస్పత్రిలో కాల్చేశారు. చనిపోయినవారి గురించి, వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులు మాత్రమే బాధపడి ఉంటారు. కానీ, ఈ ప్రక్రియల్లో దెబ్బతిన్న చట్టబద్ధ పాలన గురించి అందరం కలవరపడవలసి ఉన్నది. చనిపోయిందెవరన్నది కాదు ప్రశ్న, అంతటి భద్రతలో ఉన్న వ్యక్తి హత్యకు గురికావడం సమస్య- అని యుపి ప్రతిపక్ష నాయకుడు అఖిలేశ్ యాదవ్ అన్నది నిజం. నేరాలను అదుపుచేయడానికి నేరపూరిత విధానాలే అవసరమా? అన్నది ఆలోచించాలి. అహ్మద్ సోదరుల విషయంలో కానీ, సంజీవ్ జీవా విషయంలో కానీ ప్రభుత్వమే చాకచక్యంగా వారిని నిర్మూలించిందని, న్యాయప్రక్రియలోని లొసుగుల ఆధారంగా తప్పించుకుని తిరిగేవారికి ఇటువంటి మరణాలే జవాబు అని జనం నమ్ముతున్నారు. అది వ్యవస్థల మీద అపనమ్మకాన్ని, అధర్మ పద్ధతుల మీద ఆకర్షణను పెంచే పరిణామం. ఇది మన ప్రజాస్వామ్యానికి, చట్టబద్ధ పాలనా సూత్రానికి వ్యతిరేకం. దుష్ట శిక్షణ కోసం ఇటువంటి మార్గంలో వెళ్లవలసి వస్తున్నదని సమర్థించుకునే వారు, నిజంగా పక్షపాత రహితంగా నేరస్థులను ఎంపిక చేస్తున్నారా? కొన్ని రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్నవారిని, కొన్ని సామాజిక వర్గాల వారిని లక్ష్యంగా పెట్టుకుంటున్నారన్న ఆరోపణలు వింటూనే ఉన్నాము. సమాజ్‌వాదీ పార్టీలో ఉన్న మాఫియా కూటములను కూడా నిర్మూలిస్తున్నారన్న విమర్శా ఉన్నది. మరి అధికార భారతీయ జనతాపార్టీకి అనుబంధంగా నేరచరితులే లేరా? యుపికే చెందిన నేరచరితుడైన ఎంపి బ్రిజ్ భూషణ్ విషయంలో కేంద్రప్రభుత్వం ఎందుకు రక్షణ కవచంగా నిలబడింది?

# జాతీయ బంగారు నంది అవార్డు గ్రహీతకు సన్మానం




నందిగామ జూన్ 9 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని బహుజన సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో నాటక రంగలో బంగారు నంది అవార్డు గ్రహీత దొండపాటి సుధాకర్ ను సన్మానిం చారు.వృత్తి రీత్యా ఫోటో గ్రాఫర్ గా పనిచేస్తూనే నం దిగామ ప్రాంతంలో కళలకు పుట్టినిల్లు లాంటి పొ క్కునూరు గ్రామంలో జన్మించిన సుధాకర్ చిన్ననాటి నుండే కళలపై ఆసక్తి ఉండడంవల్ల బాల్యదశలోనే క్రిస్టియన్ నాటికల్లో గ్రుడ్డివాని పాత్రతో మొదలై, సాం ఘిక నాటకాల్లో హాస్యపాత్రలతో ప్రేక్షకులును కడు పుబ్బ నవ్విస్తూ,15యేండ్లకే పౌరాణిక నాటకాల్లో అ దుగిడిన సుధాకర్ సత్యహరిచంద్ర నాటకంలో కేశవు డి పాత్రలో తనదైన శైలిలో రాణిస్తూ ప్రజల మన్న నలు పొందుతున్నారు హైదరాబాద్ లోని జి.సి.యస్ వల్లూరి ఫౌండేషన్ వారి ద్వారా జాతీయ బంగారు నంది అవార్డు అందుకున్నారు.ఈ కార్యక్రమంబహు జన సేవాసమితి ప్రసిడెంట్ పత్తిపాటి సూర్యం అ ధ్య క్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బచ్చలికూర పుష్ప రాజు,యర గొర్ల రామారావు,కె.జడ్.యస్ కుమార్, విశ్రాంత ఏ జి యం ఆదిమళ్ల బాబూజీ ఇతరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఫ్రైడే- డ్రైడే కార్యక్రమం



నరసాపురం, జూన్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) : మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వర ఆధ్వర్యంలో శుక్రవారం నరసాపురం మునిసిపల్ పరిధిలోని 31 వార్డులలో ఫ్రైడే డ్రై డే శుక్రవారం శు భ్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో మలేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించటం, దోమల నివారణకు డ్రైన్లలో మెలాతియాన్, అబాట్ పిచికారీ చేయించటం, మురుగునీరు నిల్వవున్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయించటం కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, ఏఎన్ఎం లు, శానిటేషన్ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించండి: బీటీ రోడ్డు పనులు పరిశీలించిన మేయర్



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 09: రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 3వ జోన్ ఎంవిపి కాలనీ పరిధిలోని టిటిడి కళ్యాణ మండపం నుండి ఉషోదయ జంక్షన్ వరకు రూ.29 లక్షల వ్యయంతో వేస్తున్న బీటీ రోడ్డును స్వయంగా దగ్గరుండి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. పనుల పరిశీలనలో భాగంగా నగర మేయర్ బీటీ రోడ్డు నిర్మాణాన్ని దగ్గరుండి నాణ్యత మందంతో పాటు వెడల్పులు సమగ్రంగా ఉండే విధంగా వేయించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న రోడ్లు కాలువల తో పాటు ఇతర అభివృద్ధి నిర్మాణం పనుల నాణ్యతలో రాజీ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎంవిపి కాలనీ లోని టిటిడి కళ్యాణ మండపం నుండి ఉషోదయ జంక్షన్ వరకు రోడ్డు పూర్తిగా గుంతలతో ఉన్నందున స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్న దృశ్య వారి విన్నపం మేరకు సుమారు 600 మీటర్లు బిటి రోడ్డు నిర్మాణానికి 29 లక్షలు కేటాయించి పనులు ప్రారంభించామన్నారు. ఈ పనుల పర్యవేక్షణలో నాణ్యత లో భాగంగా తారు, పిక్క మిక్సింగ్ తోపాటు 40 మిల్లీమీటర్ల మందం కలిగేలా బీటీ రోడ్డు లేయర్ వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో విశాఖ నగరం నుండి పాలన అందిస్తారని, ఆయన సారథ్యంలో విశాఖ నగరం సుందర నగరంగా తీర్చి తిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహన ఇంజనీర్ శ్రీనివాసరావు, సహాయ ఇంజనీర్ శిరీష, సచివాలయం సెక్రటరీలు, బీటీ రోడ్డు సంబంధించిన కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ సభ్యులు పద్మావతి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 9 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో నరసరావుపేట పట్టణంలో ఆకస్మిక అంగన్వాడి కేంద్రాలను తనిఖీ నిర్వహించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి.చిన్నారులకు పోషకాహారం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తుందని ఈ కేంద్రాలకు వస్తున్న ఇంటి వద్ద నుండి టి హెచ్ఆర్ తీసుకుంటున్న పిల్లల ఆరోగ్య పరిస్థితి పై ప్రతినెల సర్వే జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి పద్మావతి తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రాజెక్టు పరిధిలో గల పట్టణంలోని చంద్రబాబునాయుడు కాలనీ1,2 ఎస్ఎన్ పురం అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అంగనవాడి కేంద్రాలకు ఇస్తున్న పౌష్టికాహారం సక్రమంగా గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు అందుతున్నాయా మెనూ ప్రకారం స్పాట్ ఫీడింగ్ ఇస్తున్నారా అని తల్లులను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం కనుక ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని గర్భిణీలు, చిన్నారులకు ఆరోగ్యపరంగా పలు సలహాలు సూచనలు చేశారు అంగన్వాడి కేంద్రాల ద్వారా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్స్ లో ఆరు రకాలైన పౌష్టికాహారం అయినా రాగి పిండి బెల్లం అటుకులు చిట్టీలు జొన్న పిండి ఖర్జూరాలు అందరికీ అందటం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది బాలింతలకు గర్భవతులకు వైయస్సార్ సంపూర్ణ కిట్స్ లను ఆమె చేతుల మీదుగా అందించారు.అంగన్వాడి కేంద్రంలోని హాజరు పట్టిక ప్రీస్కూలు బోధనా పద్ధతులు, ఎత్తు బరువుల రిజిస్టర్లను టిహెచ్ఆర్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు అంగన్వాడి కేంద్రాలలో ఉన్న పౌష్టికాహారంలను పరిశీలించి తల్లులకు రక్తహీనత నివారించుటకు కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫోర్ట్ ఫ్రైడ్ రైస్ ను వినియోగించుకోవాలన్నారు. ఆకుకూరలు ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా తీసుకోవాలి అని తల్లులకు సూచించారు.అంగన్వాడి కేంద్రాలపై పూర్తిస్థాయిలో నిఘా నడుస్తుందని ఎక్కడ లోటుపాట్లు లేకుండా చూసేందుకు ఏర్పాటు చేశామన్నారు. సిడిపిఓలు,సూపర్వైజర్ల నివేదికలతో పాటు స్వయంగా తనిఖీలు జరుగుతున్నాయని ఎక్కడైనా సమస్యలు కనిపిస్తే నేరుగా కమిషన్కు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు వీటితోపాటు బాల్యవివాహాల నిరోధకానికి ప్రత్యేక ప్రసారం యొక్క అమలవుతుందని రెవెన్యూ శాఖ పంచాయతీ శాఖ భాగస్వామ్యంతో మరియు మహిళా పోలీసులు సచివాలయం కార్యదర్శులు వాలంటరీల భాగస్వామ్యంతో బాల్య వివాహాలను నియంత్రించడం జరుగుతుందని అన్నారు.గుడ్ టచ్ బాడ్ టచ్ అంశాలపై బాలికలకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అవగాహన కల్పిస్తుందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవులు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి వారిని బడిలోకి పంపేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడి అరుణ సిడిపిఓ ఉమామహేశ్వరి, సూపర్వైజర్ గౌస్య అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత మహిళలపై వైసీపీ నేతల దాడి దుర్మార్గ చర్య




నరసాపురం, జూన్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) :పేద దళిత మహిళలపై పోలీసుల అండతో వైసిపి నేతల దమనకాండ దుర్మార్గ చర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు.ఎలమంచిలి మండలం చించినాడ గ్రామంలో దళిత మహిళలపై పోలీసుల దమనకాండను నిరసిస్తూ తెలుగు మహిళ, ఐద్వా మహిళా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో శు క్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చించినాడ గ్రామంలో దళిత కుటుంబాలకు చెందిన 4 వందల మంది 70 ఎకరాల లంక భూములను 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని ఈ భూములపై వైసీపీ నేతల కన్ను పడి అక్రమ పద్ధతులలో వారి భూములలో మట్టి తవ్వకాలను చేపట్టి పేద దళితులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. మా భూములలో మీ పెత్తనమేంటని ప్రశ్నించిన దళితులు కోర్టు ద్వారా స్టే తెచ్చుకుని తమ భూములను రక్షించుకునే ప్రయత్నం చేయగా వైసీపీ నేతలు, ప్రభుత్వాధికారులు కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించి మరీ మట్టి తవ్వకాలు జరుపగా అడ్డుకున్న ప్రజలపై పోలీసులు ఉక్కుపాదం మోపారని దీనిని నిరసిస్తూ ఆగ్రామాల ప్రజలు శాంతితంగా ఆందోళన చేస్తుంటే వారిపై పేదలు, దళిత మహిళలని కూడా చూడకుండా ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యం చేసి మహిళలను వస్త్రాభంగం చేసి వారిని రోడ్లపై ఈడ్చి సుదీర్ఘ ప్రాంతంలో ఉన్న తాడేపల్లిగూడెం, గణపవరం పోలీసు స్టేషన్లకు తరలించి వారిపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పేదలకు, దళితులకు, మహిళలకు రక్షణ లేదని చించినాడ గ్రామంలో దళిత మహిళలు చేస్తున్న పోరాటానికి తెలుగు మహిళల తరపున తాము అండగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, తెలుగు మహిళ నేతలు తిరుమాని శశిదేవి, బోరా చిన్నాయమ్మ, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు బూడిద భువనేశ్వరి, కోరాడ పార్వతి, పొన్నాడ అన్నపూర్ణ, కిరా పాపాయమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ముగింపు దశకు వేసవి విజ్ఞాన శిబిరం



నరసాపురం, జూన్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి ఆధ్వర్యంలో గత 40 రోజులుగా అత్యంత ఉత్సాహంగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం తరగతులు ముగింపు దశకు చేరుకున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం బాల బాలికలచే పుస్తకపఠనం, పత్రికాపఠనం చేయించారు. అనంతరం ఎక్స్ మిలటరీ సర్వీస్ మెన్ సలాది రామారావుచే సోషల్ క్లాసులు, చిత్రకారుడు తోట శ్రీనివాస్ చే చిత్రలేఖనంలో తర్ఫీదు, పలువురు నిష్ణాతులచే యోగా, డాన్స్ క్లాసులు, వక్తృత్వ పోటీలు, పుస్తకసమీక్ష, పద్యాలు, పాటలు, క్రాఫ్ట్ క్యారమ్స్ లలో పోటీలు నిర్వహించారు. ఈ నెల 10వ తేదీ శనివారం సాయంత్రం స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో నిర్వహించనున్న వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల ముగింపు సభలో ఈ శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసాపత్రం, బహుమతులను ప్రముఖుల చేతుల మీదుగా అందజేయనున్నామని లైబ్రేరియన్ కుమారి తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, అధికారులు, విద్యార్థులు విద్యావేత్తలు, దాతలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సుబ్బారావు, జి, శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, సూర్యం బాబు, ప్రిన్స్ ప్రవీణ్, జీవన్ కుమార్, సుధీర్ మోహన్, నాగలక్ష్మి, భట్టిప్రోలు సత్యనారాయణ, తోట శ్రీనివాస్, బాల బాలికలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: నగర మేయర్ హరివెంకట కుమారి

**ఇంటినే వ్యవసాయ క్షేత్రంగా మార్చుకోవాలి**
**మిద్దె పై సేంద్రియ వ్యవసాయం శుభపరిణామం**
**ప్రతీ ఒక్కరూ మొక్కలను పెంచి కాలుష్యాన్ని నివారించండి**
**జానుస్ నేచర్ మిద్దె తోటను సందర్శించిన విశాఖ నగర మేయర్ హరివెంకట కుమారి**



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 9. ప్రతీ ఇంటిని వ్యవసాయ క్షేత్రంగా మార్చుకోవడం ద్వారా రాబోయే తరాలకు ఆరోగ్యాన్ని అందిచే వాళ్ళు అవుతారని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శుక్రవారం జోన్ -2 పరిధిలో 7వ వార్డులో, ఐ టైలర్స్ కోలనీలో గల జానుస్ నేచర్ మిద్దె తోటను ఆమె సందర్శించారు. 60 గజాల మిద్దె మీద అనేక రకాల పండ్లు,కూరగాయలు,ఆకుకూరలు, ఔషధ మొక్కలను పెంచుతున్న ఝాన్సీని మేయర్ హరివెంకట కుమారి అభినందించారు..ఝాన్సీని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని కొంచెం సమయం వెచ్చించి సేంద్రియ పద్ధతుల్లో ఎవరికి కావాల్సిన కూరగాయలు,పండ్లను పండిచుకొని ఆరోగ్యంగా జీవించాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ ఇళ్లపైన ,కాంపౌండ్ పరిసరాల్లో మొక్కలను పెంచడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తద్వారా భావితరాలకు మంచి పర్యావరణాన్నీ అందించగలమని నగర ప్రజలు పిలుపునిచ్చారు . అనంతరం జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలను పెంచుతూ వాటి ద్వారా పండ్లు ,కూరగాయలను పండించడం శుభపరిణామమని అన్నారు. ప్రతీ ఒక్కరూ బంగారు ఝాన్సీని ఆదర్శంగా తీసుకొని మిద్దె తోటలను సాగు చేసుకోవాలని సూచించారు . అనంతరం జానుస్ నేచర్ ఝాన్సీ మిద్దె తోట నిర్వహణలో తాను అవలంభిస్తున్న పూర్వీకుల నాటి సేంద్రియ పద్ధతులను మేయర్ కు వివరించారు..రసాయనిక అవశేషాలు లేని ఆకుకూరలు, కాయలు, పండ్లు పండిస్తూ తన కుటుంబ సభ్యులకు ఆరోగ్యం అందించడంతో పాటుగా సేంద్రియ వ్యవసాయం పట్ల అందరిని చైతన్యం చేస్తున్నాని అన్నారు.. తనను చూసి కొందరైన మిద్దె తోటలను సేంద్రియ విధానంలో పండిచుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు..అనంతరం మేయర్ దంపతులు ను దుస్సాలువాతో సత్కరించి మిద్దె తోటలో కాసిన పండ్లను అందజేశారు. సేంద్రియ విధానం ద్వారా పండించిన పండ్లను రుచి చూసిన మేయర్ దంపతులు ఆనందం వ్యక్తం చేసారు . ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బంగారు ప్రకాష్,వట్టికుల నాగమ్మ ,పసుపులేటి గోపి ,నూకవరపు బాబ్జి ,బెల్లాన పాపారావు ,రాజు, ఇజ్జాడ సత్యన్నారాయణ ,దత్తి వాసు,ఆర్పీలు తెంటు మాధవి ,లావణ్య ,రూప,67వ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# సెంట్రల్ నియోజకవర్గంలో 14,605 మందికి జగనన్న విద్యాకానుక



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆకాంక్ష అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉ పాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నియోజకవర్గంలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి 14,605 (6,823 బాలురు ం 7,782 బాలికలు) మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక వర్తించనున్నట్లు శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 12న ప్రతి ఒక్క విద్యార్థికీ నోట్? బుక్స్, వర్క్ బుక్స్, డిక్షనరీ, 3 జతల దుస్తులు, బూట్లు, బెల్టు, 2 జతల సాక్సులు అందించనున్నట్లు తెలియజేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలనే ఉత్సాహం తల్లిదండ్రుల్లో ఉండేది కాదని ,కానీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ పాఠశాలల్లో పెనుమార్పులు వచ్చాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అయితేనే తమ పిల్లలను చదివిస్తామనే విధంగా చిన్నారుల తల్లిదండ్రులలో మార్పు వచ్చిందన్నారు. తెలుగుదేశం హయాంలో విద్యా సంవత్సరం సగం పూర్తయినా కూడా పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందేవి కాదని మల్లాది విష్ణు అన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో తొలి రోజే అందిస్తుండటం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యా వ్యవస్థపై సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన శ్రద్ధ దేశంలో మరే ప్రభుత్వం సారించలేదని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పునరుద్ఘాటించారు.

# గోదావరి నదిలో స్నానానికి దిగి యువకుడి మృతి



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా గోదావరి జిల్లా కొవ్వూరు మండలం వాడపల్లి వశిష్ఠస్కూల్ వద్ద గురువారం సాయంత్రం కొవ్వూరు పట్టణానికి చెందిన ఇద్దరు యువకులతో మీనానగరానికి చెందిన గంగవరపు అజయ్(27) తో కలసి గోదావరి నది వద్దుకు వెళ్లి కూర్చున్నారు, వీరిలో అజయ్ స్నానం చేస్తాను అని దిగి వెంటనే మునిగిపోయాడు అది గమనించిన స్నేహితులు కాపాడే ప్రయత్నం చేశారు కానీ అప్పటికే అజయ్ మునిగిపోయాడు స్థానికులు, రెస్క్యూ టీమ్ కి తెలియచేయగా వారు వచ్చి మృతదేహాన్నీ పైకి తీశారు అజయ్ కి తల్లిదండ్రులు సోదరి ఉన్నారు. తండ్రి రోదన చూసి చూపరులని కంటతడి పెట్టించింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలకొరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కల్తీ వస్తువుల నుండి ప్రజలను కాపాడాలి...!

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ కామ్రేడ్
- జే ఎస్ ఆర్ నేతాజీ బహిరంగ లేఖ
- ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్న దొంగ వ్యాపారాల దందాపై కఠిన చర్యలు చేపట్టాలి
- ప్రజా బంధువు జైబోరన్నగారి సుభాషన్న విజ్ఞప్తి



మనదేశంలో అనేక పట్టణాల నుండి మొదలుకొని సాధారణ పల్లెల వరకు పుట్టగొడుగుల్లాగా వెలసిన... హోటల్లో నోరూరించే వంటకాలు, కళు చెదిరే రంగుల్లో రకరకాల మిఠాయిలు.. హోటల్లో నచ్చినవన్నీ ఆరగించి రోడ్డుపై అలా తిరుగుదామని వెళితే- ఎటు చూసినా నిగనిగలాడే పండ్లు, తాజాదనం ఉట్టిపడేలా కూరగాయలు.. షాపింగ్ మాల్కు వెళితే- ఆకట్టుకునే ప్యాకెట్లలో రెడీమేడ్ ఫుడ్, కొనితీరాలనిపించేలా ఐస్క్రీములు, శీతల పానీయాలు.. పిల్లలు మారాం చేస్తున్నారనో, ఇంటికి అవసరమనో నచ్చినవన్నీ కొని ఇంటికి తీసుకెళ్లి తిన్న తర్వాత- ఇక అందరికీ అనారోగ్య సమస్యలే.. ఎదురవుతున్నాయని కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ ప్రజా ఉద్యమాల శ్రేయోభిలాషి కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు.మనదేశంలో కల్తీ సమస్య అనేది ఒక్క నా... నీ... కుటుంబం ఎదుర్కొన్న చేదు అనుభవమే కాదు. కల్తీ ఆహార పదార్థాలను గుర్తించలేక అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని'తెచ్చుకుంటున్నారనీ... జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందుల పాలవుతున్నారనీ సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ బాధితుల బంధువు కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవేదన వ్యక్తం చేశారు..ఉదయాన్నే లేచి చక్కగా స్నానం చేసి ముఖానికి ఫేమ్ రాసుకుంటున్నారా? అయితే, ఒక్క క్షణం నిదానంగా ఆలోచించండి. మీరు వాడే క్రీమ్ అసలైనదో నకిలీదో నిర్ధారించుకోండి. ఎందుకంటే- సౌందర్య పోషణకు వాడే ప్రముఖ ఫేస్ క్రీమ్లకు సంబంధించి నకిలీల దందా మార్కెట్లో నిరాటంకంగా సాగుతోందనీ.... ముంబైలో తయారై దేశవ్యాప్తంగా దుకాణాల్లో అమ్ముడవుతున్న నకిలీ ఫేస్‌ఓమ్లను గుర్తించడం కష్టసాధ్యమేనని ప్రజాతంత్ర వాది కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాషన్న తెలిపారు.నిగనిగలాడుతూ, చూడగానే కొనాలనిపించే 'కేసరి పప్పు'ను ఎక్కడబడితే అక్కడ విక్రయిస్తున్నారు. కందిపప్పులా కనిపించే 'కేసరి పప్పు' విక్రయాలను 1961లోనే కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ఆరోగ్యానికి చేటు తెచ్చే కేసరి పప్పును నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. పల్లెలు, నగరాలనే తేడా లేకుండా దీన్ని యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఒకప్పుడు పశువులకు దాణాగా ఉపయోగించే కేసరి పప్పులో హానికారక రసాయనాలెన్నో ఉన్నాయనీ ప్రజా నేస్తం సుభాషన్న పేర్కొన్నారు.ఇప్పుడు పప్పులు ఖరీదైనవే కాదు.. ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా పరిణమించాయి. ఎంత డబ్బు పోసినా నాణ్యమైన పప్పులు లభించని పరిస్థితి నెలకొందనీ.. పప్పులు, పండ్లు, కూరలే కాదు. ఇప్పుడు మార్కెట్లో కల్తీకాని సరకులే కనిపించడం లేదనీ... నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు, శీతల పానీయాలు, పచ్చళ్లు, పాలు, నీళ్లు.. ఇలా ఏది చూసినా కల్తీమయమే. కల్తీలు, నకిలీల నివారణకు పలు ప్రభుత్వ శాఖలున్నా నామమాత్రంగా కేసులు పెట్టడం తప్ప అక్రమ వ్యాపారాలకు తెరపడడం లేదనీ సంఘసంస్కర్త సామాజిక ఉద్యమకారుడు కామ్రేడ్ జై బోరన్న గారి సుభాషన్న బాధపడ్డారు .తూనికలు-కొలతలు, పౌరసరఫరాలు, కల్తీ నిరోధక శాఖ, విజిలెన్స్, పోలీసు, వాణిజ్యపన్నుల శాఖ.. ఇలా ఎన్నెన్నో ప్రభుత్వ విభాగాలు ఉన్నా కల్తీలపై పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తున్న దాఖలాలు లేవనీ... హైదరాబాద్లోని ఒక్క బేగం బజార్ లోనే ప్రతి రోజూ సుమారు వంద కోట్ల రూపాయల మేరకు వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయనీ... ఇక్కడ హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు 1000 వెయ్యి మంది వరకూ ఉన్నారు. 'జీరో బిజినెస్' చేస్తూ కొందరు వ్యాపారులు అక్కమ్మ పద్ధతిలో కోట్లాది రూపాయలు ప్రచాదనమును లూటీ చేస్తున్నారని బాధితుల బంధువు కామ్రేడ్ జె .ఎస్ .ఆర్ .ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం పట్ల బాధ్యత , ప్రేమ కలిగిన నాలాంటి ఎంతోమంది సామాజిక కార్యకర్తలు ఉద్యమాలు చేపడుతున్న అక్రమార్కులను నియంత్రించే వారే కనపడరనీ ప్రజాస్వామిక వాది జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ కాసేపు కన్నీరు పెట్టుకున్నారు.

**వ్యాపారవేత్తలకు లాభం.. వినియోగదారులకు రోగం..**

ఎంత సంపాదించినా ఖర్చు విషయంలో ఆహార పదార్థాలకే మనం అధిక ప్రాధాన్యం ఇస్తాం. తిండి విషయంలో రాజీ పడితే బతుకుబండి సాగదు గనుక నాణ్యమైన పండ్లు, కూరలు, పప్పులు, నూనెలు, బియ్యం, ఇతర పదార్థాలు కొనాలని అందరూ భావిస్తారు. ఈ భావనే కల్తీ వ్యాపారులకు బలంగా మారుతోందనీ... అధిక లాభాలకు ఆశపడి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలు, నాసిరకం వస్తువులు కలిపి కొందరు వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారనీ.... నాలాంటి సాధారణ ప్రజలే కాదు, చదువుకున్నవారు సైతం ఆహార పదార్థాల్లో కల్తీ జరిగిన విషయాన్ని గుర్తించలేకపోతున్నారనీ...ఒకప్పుడు మా మిడి పండ్లను మగ్గించేందుకు మాత్రమే కార్బయిడ్ వంటి విషపూరిత రసాయనాలు వినియోగించేవారు. ఇప్పుడు అన్ని రకాల పండ్లను రసాయనాలతో కృత్రిమంగా మగ్గించి విక్రయిస్తున్నారనీ.. వినియోగదారుల సంక్షేమం కోసం తన వంతు బాధ్యతగా పోరాడుతున్న ప్రజా పోరాటాల యోధుడు కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు.. దీంతో ఏ పండ్లను కొనాలన్నా జనం భయపడే పరిస్థితి నెలకొందనీ..దీర్ఘకాలంగా కల్తీ ఆహార పదార్థాలను తినడం,పానీయాలను సేవించడం వల్ల ఆరోగ్యం దెబ్బతినడం ఖాయం. కల్తీ ఆహార పదార్థాలు, పండ్లను తినడం వల్ల క్యాన్సర్లు, ఉదరకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మహిళల్లో గర్భస్రావాలు, పిల్లల్లో ఎదుగుదల లోపించడం, వృద్ధుల్లో నిద్రలేమి, అలసట వంటి అనారోగ్యాలు అనివార్యమవుతాయనీ... జీవన ప్రమాణాలపై కూడా కల్తీ ప్రభావం పడుతుందని సైంటిస్టులు ,డాక్టర్లు హెచ్చరిస్తూనే ఉన్నారు. జంతు కళేబరాలతో వంటనూనెలు, యూరియా వంటి రసాయనాలతో పాలు, హానికారక పదార్థాలతో నెయ్యి, కృత్రిమంగా మగ్గబెట్టిన పండ్లు.. ఇలా కల్తీ సర్వాంతర్యామి అయిపోయిందనీ ప్రజా బంధువు కామ్రేడ్ జే ఎస్ ఆర్ నేతాజీ దుఃఖించారు. కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ లోని బేగం బజార్లో ఓ వ్యాపారిని అరెస్టు చేసి 20,700 కిలోల నాసిరకం పప్పులను స్వాధీనం చేసుకోవడం, విజయవాడ పరిసరాల్లో 14 డెయిరీలపై అధికారులు ఆకస్మిక దాడులు జరిపి భారీ స్థాయిలో కల్తీ నెయ్యిని కనుగొని సంబంధిత యజమానులకు 27 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ లైసెన్సును రద్దు చేయడాన్ని చూస్తుంటే- ఆహార పదార్థాల్లో కల్తీ ఎంత జోరుగా సాగుతోందో అవగతమవుతుందనీ.. మరోవైపు న్యాయస్థానాలు ఆదేశాలను సైతం అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొందనీ.. కాల్షియం కార్బైడు వినియోగించి పండ్లను కృత్రిమంగా మగ్గబెడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్లోని తెలుగురాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు రెండు నెలల క్రితం ఆదేశించినా సంబంధిత అధికారుల స్పందన అంతంత మాత్రంగానే ఉందనీ ప్రజాతంత్ర వాది కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాషన్న ఆ వేదన వ్యక్తం చేశారు. 'కల్తీ వ్యాపారులు ఉగ్రవాదుల కన్నా ప్రమాదకరం' అని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసినా, కల్తీ నిరోధానికి ప్రభుత్వ శాఖలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్న దాఖలాలు లేవనీ... నషాళానికి అంటే మసాలా..వంటల్లో ఘాటైన వాసన కోసం, మంచి రుచి కోసం మిరియాలు, గసగసాలు, జీలకర్ర, పసుపు, లవంగాలు, యాలకులు, ఇతర సుగంధ ద్రవ్యాలను వాడుతుంటాం. వీటిలో కల్తీ జరుగుతున్నా కనిపెట్టలేని పరిస్థితి నెలకొంది. ఎండబెట్టిన బొప్పాయి విత్తనాలను మిరియాల్లోను, జీలకర్రలో 'సోంపు'నుకలుపుతున్నారనీ... బొప్పాయి గింజలు మిరియాల్లా కనిపించేందుకు బ్లాక్ ఆక్సైడ్ను కలిపి ఎండలో ఆరబెడతారనీ... పసుపులో తవుడు, టీ పొడిలో రంపపు పొట్టు, కారంలో చౌకరకం పౌడర్లు కలుపుతున్నారనీ.. కల్తీ మసాలా దినుసులను విక్రయించేందుకు నగరాల్లో అయితే కొందరు అక్రమార్కులు భారీ గౌడౌన్లను నడుపుతున్నారనీ.... పెద్ద సంఖ్యలో కూలీలను పెట్టుకుని కల్తీ సామ్రాజ్యాన్ని విస్తరింపజేసుకుంటున్నారనీ ప్రజా బంధువు జెఎస్ఆర్ తెలిపారు.... ఢిల్లీ వంటి ప్రాంతాల నుంచి తక్కువ ధరకు యాలకులు, జీలకర్ర, సోంపు, గసగసాలను దిగుమతి చేసుకుంటారు. వీటిలో కలిపేందుకు గోధుమ రవ్వ, మైదాపిండి, జిగురు, రెడ్ బ్లాక్ యాక్సైడ్, పెయింట్స్, ఇతర రసాయనాలను స్థానికంగా కొనుగోలు చేస్తారు. కర్నాటక, ఉత్తర ప్రదేశ్ నుంచి బొప్పాయి విత్తనాలు, రంగులు తెప్పిస్తుంటారు. కల్తీ మసాలాల తయారీకి పిండిమరలు, కంకర మిషన్ తరహాలో పలు యంత్రాలను ఉపయోగిస్తారు. గసగసాల్లో గోధుమ రవ్వ, మిరియాల్లో బొప్పాయి గింజలు బాగా కలిసిపోయేలా యంత్రాలను వాడతారు. మంచి గిరాకీ ఉంటుంది గనుక యాలకులు, మిరియాలు, గసగసాలు, జీలకర్రకు సంబంధించి భారీగా కల్తీ జరుగుతోంది. వీటి విక్రయాల్లో లాభాలు కూడా కళ్లు చెదిరేలా ఉంటాయి. ఢిల్లీ, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి తెప్పించే యాలకులను నీళ్లలో నానబెట్టి, అవి బాగా ఉబ్బాక ఎండలో ఆరబెడతారు. కంటికి ఇంపుగా కనబడేలా వాటికి జిగురు పూస్తారు. అలాగే, తక్కువ ధరకు తెచ్చిన జీలకర్రలో 'సోంపు', మైదాపిండి కలుపుతుంటారు. మైదా వల్ల మరీ తెల్లదనం ఎక్కువైందని అనిపిస్తే నల్లగా కనిపించేందుకు పెయింట్ కలుపుతారు. ఎండలో ఆరబెట్టాక ఈ జీలకర్రలో పెయింట్ కలిసిందని గుర్తించడం చాలా కష్టంగా ఉంటుందని వినియోగదారుల సంక్షేమ వాది కమ్యూనిస్టు విప్లవకారుడు జెఎస్ఆర్ నేతాజీ అన్నారు.గసగసాల్లో గోధుమరవ్వ కలిపాక, తెలుపుదనం కోసం పెయింట్ కలిపి ఆరబెడతారు. సుగంధ ద్రవ్యాలకు సంబంధించిన ధరలను చూసి అవి కల్తీవో, నికార్సయినవో గుర్తుపట్టే వీలుంది. మార్కెట్లో మసాలా దినుసుల ధరలు, కల్తీ దినుసుల ధరలకు చాలా వ్యత్యాసం ఉంటోంది. నాణ్యమైన మిరియాల ధర కిలోకు 800 రూపాయలుంటే, కల్తీ మిరియాల ధర450 రూపాయలుంటుంది. అసలైన యాలకుల ధర కిలోకు 800 నుంచి 1200. వరకూ ఉంటే, నాసిరకం యాలకులు 450 రూపాయలకే దొరుకుతాయి. గసగసాలు మంచివి కిలో 600 రూపాయలకు, నకిలీవైతే 300 రూపాయలకు లభిస్తాయి. మంచి జీలకర్ర కిలో ధర 250 ఉంటే నకిలీ సరకు ధర 100 రూపాయలుగా ఉంటోంది. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతయ్యే నాసిరకం సరకులపై తగినంత నిఘా ఉంచితే కల్తీ దందా కొంతవరకూ తగ్గే అవకాశం ఉన్నా, సంబంధిత అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదన్నది కాదనలేని కఠోర వాస్తవం అని అభ్యుదయవాది జై బోరన్న గారి సుభాష్ చంద్రబోస్ రాజనేతాజీ జెఎస్ఆర్ తెలిపారు.ఢిల్లీతో పాటు కొన్ని ఉత్తరాది రాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన వ్యాపార కేంద్రాలకు నాసిరకం సుగంధ ద్రవ్యాలు భారీగా దిగుమతి అవుతున్నట్లు తెలిసినా, అడపా దడపా కేసులు పెట్టడం తప్ప అక్రమ వ్యాపారాన్ని పూర్తి స్థాయిలో నియంత్రించడం లేదనీ.. ఇక, మిరియాలు ఆకర్షణీయంగా కనపడేలా వాటిపై హానికారక నూనెలను 'స్ప్రే' చేస్తుంటారు. ఈ నూనెల వల్ల క్యాన్సర్లకు లోనయ్యే అవకాశాలు ఎక్కువని వైద్యనిపుణులు ఆందోళన చెందుతున్నారనీ.. జెఎస్ఆర్ పేర్కొన్నారు. కల్తీ సుగంధ ద్రవ్యాలు హోల్సేల్ మార్కెట్లలో ప్రతిరోజూ వందలు, వేల కిలోల్లో అమ్ముడవుతాయి. మార్కెట్ నుంచి కిరాణా దుకాణాలకు, అటు నుంచి ఇళ్లకు, హోటళ్లకు ఇవి చేరుకుంటాయి.

కార్బైడ్ కలర్ జిగురు ప్లేటులో విషం!

'మెరిసేదంతా బంగారం కానట్లే' నిగనిగలాడుతూ నోరూరించే పండ్లన్నీ తినడానికి పనికిరావని ప్రజలు గమనించాల్సిన రోజులివి. రసాయనాలతో మామిడి పండ్లను రాత్రికి రాత్రి కృత్రిమంగా మగ్గపెడుతున్నారని తెలిసి కొన్నేళ్లుగా జనం వాటికి జోలికి వెళ్లడం తగ్గించుకున్నారు. అయితే, ఇప్పుడు అన్ని రకాల పండ్లను, కూరగాయలను కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలతో తెల్లారేసరికి మగ్గబెడుతూ మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఆపిల్, పుచ్చకాయలు, అరటి, సపోటా, ఆరంజ్.. ఇలా అన్ని రకాల పండ్లు ఆకర్షణీయంగా కనిపించేందుకు కార్బైడ్తో పాటు పలురకాల రంగులు, జిగురు యథేచ్ఛగా వాడుతున్నారు. ఈ పండ్లు పైకి నిగనిగలాడుతున్నా- లోపల అంతాపచ్చిపచ్చిగా ఉంటుంది. రుచి సంగతిదేవుడెరుగు..! విషపూరిత రసాయనాల ప్రభావంతో మన ఆరోగ్య వ్యవస్థ దెబ్బతినడం ఖాయం... అని కార్మిక కర్షక శ్రమజీవుల శ్రేయోభిలాషి జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముంబై వంటి మహా నగరాల్లో డజను మామిడి పండ్ల ధర 400 రూపాయలుంటే... కిలో మామిడి జ్యూస్ కే వలం అరవై రూపాయలకు విక్రయిస్తున్నారంటే నమ్మడం కష్టమే. అంటే మామిడి జ్యూస్లో ఎంత మేరకు కల్తీ జరుగుతోందో ఇట్టే ఊహించవచ్చు. ఇలాంటి నాసికరం జ్యూస్ తాగడం వల్ల కడుపునొప్పి, కాలేయ సమస్యలు, జీర్ణవ్యవస్థకు ఆటంకం వంటివి తప్పవని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పండ్లపై వాడే రసాయనాల ఫలితంగా తలనొప్పి, నిద్రలేమి, బద్ధకం, కిడ్నీ సమస్యలు తలెత్తుతున్నాయి. పలురకాల పండ్లే కాదు, టమాటా, క్యారట్ వంటి కూరగాయాలూ రసాయనాల బారిన పడుతున్నాయి. నిత్యావసర సరకులే కాదు... 'ఆరోగ్యానికి హానికరం' అని ప్రభుత్వం ప్రకటించిన పాన్ మసాలాలు, గుట్కాల్లో అయితే కల్తీకి అంతూపొంతూ లేదనీ సంఘసంస్కర్త హేతువాది. జే సార్ నేతాజీ బాదను వ్యక్తం చేశారు.

**ఇదో అంటువ్యాధి..**

పండ్లు, కూరగాయలు, నిత్యావసర సరకులు,సుగంధ ద్రవ్యాలు, సౌందర్య ఉత్పత్తులు.. ఇలా 'కల్తీ భూతం' అడుగుపెట్టని రంగం లేదు. నేడు ఇది దేశవ్యాప్తంగా భయంకరమైన అంటువ్యాధిలా విస్తరించిందనీ.. విప్లవకారుడు కామ్రేడ్
జై బోరన్న గారి నేతాజీ సుభాషన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు .ప్రజలు అనునిత్యం తప్పనిసరిగా వాడే బియ్యం, గోధుమలు, నూనెలు, పాలు, మిర్చి, పసుపు, ప్యాకేజీ ఫుడ్, శీతల పానీయాలు, మినరల్ వాటర్.. ఇలా అన్నీ కల్తీమయం కావడంతో తనలాంటి సామాన్య గొర్రెలు మేకలు మేపుకునే వ్యవసాయ కూలి కుటుంబం నుంచి మొదలుకొని అన్ని రంగాల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారనీ బహుజన శ్రామిక వర్గ రాజ్యాధికార స్వప్నికులు కామ్రేడ్ జే ఎస్ ఆర్ నేతాజీ అభిప్రాయపడ్డారు... ఏది ఎలా కల్తీ అవుతుందో ప్రజలు తెలుసుకోలేని అయోమయ పరిస్థితి రాజ్యమేలుతోంది. పండ్లు, ఆహార పదార్థాలు, తినుబండారాల్లో నాణ్యతను పరీక్షించేందుకు దేశవ్యాప్తంగా లేబొరెటరీలు ఉన్నా, నామమాత్రంగా 'శాంపిల్స్' సేకరించి మొక్కుబడిగా కేసులు పెట్టడం తప్ప కఠిన చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. అధికారుల అవినీతి, రాజకీయ నాయకుల అండదండలు, కేసుల విచారణలో జాప్యం వంటి కారణాలతో 'కల్తీ దందా' నిరాటంకంగానే కొనసాగుతోంది. ఏటా 2.2 మిలియన్ల మంది మృతి.. కల్తీ ఆహార పదార్థాల వల్ల రోగాల బారినపడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా 2.2మిలియన్ల మంది మరణిస్తున్నారని, వీరిలో చిన్నపిల్లల సంఖ్య అధికంగా ఉంటోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ ఓ) ఇదివరకే తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేసిందనీ ప్రజా నేస్తం కామ్రేడ్ జె ఎస్ ఆర్ గుర్తు చేశారు. క్షేమకరం కాని ఆహార పదార్థాలతో పలురకాల బ్యాక్టీరియా, వైరస్లు, పరాన్నజీవులు, విషపూరిత రసాయనాలు మన శరీరాల్లోకి చేరుతున్నాయి. కల్తీ ఆహారం ఫలితంగా డయేరియా, క్యాన్సర్లు వంటి 200 రకాల వ్యాధులు విజృంచడంతో ప్రజారోగ్య వ్యవస్థ దారుణంగా దెబ్బతింటోంది. వైరస్లు, రసాయనాల ప్రభావం లేని విధంగా నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా ఈ ఏడాది 'ఆహార భద్రత' నినాదాన్ని పాటించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. ఈ లక్ష్యం నెరవేరేలా ప్రభుత్వాలు, పౌర సమాజాలు, స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపాలని డబ్ల్యుహెచీ సూచించింది. ఆహార పదార్థాల ఉత్పత్తి, నిల్వ, సరఫరా, విక్రయం అనే విషయాలు అత్యంత కీలకమైనవని, ఏ స్థాయిలోనూ కల్తీకి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటే ప్రజారోగ్య వ్యవస్థకు విఘాతం కలగదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు కొన్ని సూచనలు చేశారు.రసాయనిక ఎరువులు, క్రిమి సంహారకమందుల ప్రభావం లేకుండావ్యవసాయోత్పత్తులను విక్రయించాలి. ప్యాకేజీ ఫుడ్ తయారీ, నిల్వలో ప్రమాణాలు పాటించాలి. వినియోగదారులు కూడా వీటి పట్ల అవగాహన కలిగి ఉండాలి. శుభ్రత, నాణ్యత ప్రాతిపదికగా ఆహార పదార్థాలను కొనుగోలు చేయాలి.ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలిపితే అయ్యో...కల్తీ జరిగిందని వాపోయేవారు. ఇప్పుడు పాలల్లో నీళ్లకు బదులు ప్రమాదకర రసాయనాలు కలుపుతున్నారు. సింథటిక్ పాలు అలాంటివే. కనుక వినియోగదారులు జాగ్రత్తగా లేకపోతే మోసపోవడం, రోగాలపాలవడం ఖాయం. మోసగించేవాళ్లు ఎప్పుడూ ఉంటారు. మోసపోకుండా ఉండటం వినియోగదారుడి తెలివిపై ఆధారపడి ఉంటుంది. అప్పుడే మీ ఇంట కల్తీకల్లోలం రేపదనీ ప్రజలపై విపరీతమైన అభిమానంతో ప్రజా సంక్షేమం గురించి నిరంతరం తపన పడుతున్న ప్రజాబంధువు కామ్రేడ్ జైబోరన్నగారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు.

**కల్తీ ఇలా.. కనిపెట్టేది ఎలా..?**

కలియుగంలో కల్తీలేని పదార్థాలు దొరకడం కష్టం. వినియోగదారుడే తెలివిగా వ్యవహరించి కల్తీలేని సరుకులు కొనుక్కోవాలి. మనం తినే ఆహారం కల్తీ వస్తువులతో తయారైనదైతే చేజేతులా మన ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నవాళ్లమవుతాం. అందుకే మనం నిత్యం వాడే పదార్థాల్లో సాధారణంగా కల్తీ ఎలా జరుగుతోందో, వాటివల్ల కలిగే నష్టాలేమిటో, వాటిని కనిపెట్టడం ఎలాగో తెలుసుకోవాలనీ ప్రజలకు ప్రజా సంఘాలకు ప్రజాతంత్ర ఉద్యమకారుడు కమ్యూనిస్టు విప్లవకారుడు కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేడు రాసిన బహిరంగ లేఖలో విజ్ఞప్తి చేశారు.ఇదిగో.. ఇక్కడ చదవండి ప్రజాబంధువు కామ్రేడ్ జే ఎస్ ఆర్ గారు ఎంతగానో కష్టపడి మీ దృష్టికి తీసుకు వస్తున్న కొన్ని విశేషాలు...

**పాలు** డిటర్జెండ్ పౌడర్, యూరియా, సింథటిక్ మిల్క్ తో కల్తీ చేస్తారు.కొద్దిపాలలో అంతే మొత్తం నీళ్లు కలిపితేడిటర్జంట్ కలిపిన విషయం తెలిసిపోతుంది. పాలను వెచ్చపెడితే పసుపు వర్ణంలోకి మారినా, తాగినప్పుడు చేదుగా ఉన్నా అవి సింథటిక్ పాల కల్తీ జరిగినవని తెలుసుకోవచ్చు.కల్తీపాలు తాగితే జీర్ణవ్యవస్థ దెబ్బతింటుంది. కేన్సరుకు దారితీయొచ్చు.

**తేనె**

పంచదార, బెల్లం పాకం కలిపి కల్తీ చేస్తారు. పట్టుపీలికపై తేనె వేస్తే అంటుకోకుండా జారిపోతే అది అసలు తేనె. అంటుకుంటే అది కల్తీ జరిగినట్టే. తేనెలో ముంచిన అగ్గిపుల్లను వెలిగిస్తే వెంటనే మండితే అది అసలు తేనె. కల్తీది అయితే ఆ పుల్ల వెలగదు లేదా చిన్నచిన్న శబ్దాలతో ఆరి వెలుగుతుంది. అజీర్తి సమస్య రావొచ్చు. గ్లూకోజ్ పరిమాణం అమాంతం పెరిగి మధుమేహ బాధితులకు సమస్యగా మారుతుంది. పిల్లలు, కుర్రకారు ఎక్కువగా ఇష్టపడే ఐస్క్రీమ్ లోనూ కల్తీ జరుగుతోంది. వాషింగ్ పౌడర్ను ఇందులో కల్తీచేస్తూంటారు. అనుమానం వస్తే కొద్దిగా ఐస్క్రీమ్ పై నిమ్మరసం పిండండి. నురగ, బుడగలు వస్తే అది కల్తీ జరిగినట్టే. కల్తీ ఐస్క్రీమ్ లు తింటే ఉదర, కాలేయ లి సంబంధిత సమస్యలు వస్తాయి. చక్కటి రంగుకోసం బొగ్గు, తారుతో కూడిన రంగులు వాడతారు. తెల్లటి బ్లాటింగ్ పేపర్పై టీపొడి జల్లి ఐదు నిమిషాల తరువాత చూస్తే వాటిపై రంగు మచ్చలు ఏర్పడితే అది కల్తీ జరిగినట్లే. లి నిషేధిత రంగులు వాడిన పొడిని ఉపయోగిస్తే కేన్సర్ రావొచ్చు. ఉప్పులోనూ...సాధారణ ఉప్పులో సుద్దపొడి, అయొడైజ్డ్ ఉప్పులో సాధారణ ఉప్పు కల్తీ చేస్తారు.ఉప్పు కలిపిన నీళ్లను వేడిచేస్తే సుద్దపొడి పైకి తేలిపోతుంది. బంగాళదుంప ముక్కపై అయొడైజ్డ్ ఉప్పు జల్లి, కొద్దిగా నిమ్మరసం కలిపి వేచిచూడాలి. ఆ దుంపపై నీలిమచ్చలు ఏర్పడితే అది కల్తీ జరగనట్లు లెక్క. 'అల్సర్లు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. తళతళ మెరుస్తూ కన్పిస్తే- ఆ యాపిల్ పళ్లకు మైన పూశారని అర్థం. సహజ సిద్ధంగా పండిన యాపిల్స్ దోరగా ఉంటాయి తప్ప ఎలాంటి మెరుపు ఉండదు.పండును నిశితంగా పరిశీలిస్తే మైనం పూత తెలిసిపోతుంది. తొక్కతీసే ప్రయత్నం చేస్తే మరీ స్పష్టంగా రూఢీ అవుతుంది.'వాక్స్ పూసిన యాపిల్స్ తింటే జీర్ణవ్యవస్థ లిదెబ్బతిని అల్సర్లు ఏర్పడతాయి. ఎసిడిటీసమస్య వస్తుంది.

**నల్ల మిరియాలు**: ఎండబెట్టిన బొప్పాయి గింజలు కలుపుతారు.డిస్టిల్డ్వాటర్లో గింజలు వేస్తే కొద్దిసేపటికిబొప్పాయి గింజలు పైకి తేలుతాయి. మిరియాలు అడుగుకు చేరతాయి.కాలేయ, ఉదర సంబంధ వ్యాధులు వస్తాయి.

**అరటి, మామిడి** వీటిని మగ్గబెట్టి పండేలా చేయడానికి కాల్షియం కార్బైడ్ వాడతారు. అరటిపండు పచ్చగా ఉన్నా మొదట్లో ఉండే తొడిమె పసిమి ఛాయతో కాకుండా ఆకుపచ్చగా ఉంటే అది సహజ సిద్ధంగా పండినది కాదని అర్థం. మామిడి అయితే పండు అంతా ఒకేరంగులా ఉన్నా, ఉపరితలంపై ఆకుపచ్చటి మచ్చలు మిగిలినా అవి కృత్రిమంగా పండించినవని తెలుసుకోవచ్చు. ఇలాంటి పళు తింటే జీర్ణవ్యవస్థ దెబ్బతిని,కేన్సరు రావచ్చు.మిర్చిపొడిలి మరీ ఎర్రగా, పొడిపొడిగా ఉంటే కల్తీ జరిగిందని అనుమానించవచ్చు. సాధారణంగా కర్రపొట్టు, నిషేధిత రంగు, ఇటుకల పొడి కలిపి మోసం చేస్తూంటారు. మిర్చిపొడిని కొంత తీసి నీళ్లలోవేస్తే ఇటుకల పొడి నీటి అడుగుల చేరుతుంది. రంగు వదిలిపోతుంది. అసలు కారం నీళ్లపై తేలుతుంది. కల్తీ కారప్పొడి తింటే దృష్టిదోషాలు, జీర్ణవ్యవస్థ దెబ్బతినడటం, శ్వాసకోశ వ్యాధులు వస్తాయి.

**కూరగాయలు** కూరగాయలు నిగనిగలాడుతూ కాకర, బెండ, పచ్చిమిర్చి వంటి ఆకుపచ్చటి కన్పించేందుకు కొన్ని నిషేధిత రంగులు వాడతారు. అనుమానం వస్తే వాటి ముక్కలను తెల్లటి బ్లాటింగ్ పేపర్పై వేసి చూస్తే రంగుల మచ్చలు ఏర్పడితే మోసం జరిగినట్లే. ప్రాసెస్డ్ ఫుడ్ టిన్లు, ప్యాకింగ్లలో నిల్వ ఉంచి అమ్మే పదార్థాలలో వాడే కొన్ని రసాయనాలు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. బ్రెడ్, పాస్తా, చేపలు, కేకులు, కుకీలు, మాంసాహార ఉత్పత్తులు నిల్వ చేయడానికి అధికమొత్తంలో సోడియం బెంజోట్, ఫాస్ఫరిక్ యాసిడ్, బోరిక్ యాసిడ్, కాల్షియం, పొటాషియం, సోడియం సాల్ట్స్ వాడతారు. లి కిడ్నీలు, ఊపిరితిత్తులు, వెన్నముక, వృషణాలు, హృదయ సంబంధ వ్యాధులు రావొచ్చు. కిడ్నీ, బిపి, మధుమేహ రోగులు వీటికి దూరంగా ఉండాలనీ ప్రజా బంధువు వినియోగదారుల శ్రేయోభిలాషి విప్లవకారుడు కామ్రేడ్ జై బోరన్న గారి సుభాష్ చంద్రబోస్ రాజా నేతాజీ( జె. ఎస్ .ఆర్. గారు) సమస్త ప్రజానీకానికి రాసిన బహిరంగ లేఖలో విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజా సంఘాలు ప్రజాతంత్ర వాదులు మనదేశంలో కొనసాగుతున్న కల్తీ వ్యాపార ముఠాల ఆగడాలపై యుద్ధం ప్రకటించాలని ప్రజలు మంచి హారపదార్థాలను కల్తీ లేని వస్తువులను మార్కెట్లో సులభంగా కొనుక్కోవడం కోసం ప్రభుత్వాలపై ప్రజాస్వామిక పోరాటాలను ఎక్కుపెట్టాలని సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ నిరంతరం ప్రజల కోసం తపనపడే ప్రజాతంత్ర ఉద్యమకారుడు కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 9848540078 ప్రజా ఉద్యమ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ప్రాతఃస్మరనీయుడు.. పైడిమర్రి



నిత్యం కోట్లాదిమంది విద్యార్థుల గొంతులలో ప్రతిధ్వనించే "భారతదేశం నా మాతృభూమి, భారతీయులందరూ నా సహోదరులు" అంటూ జాతీయ ప్రతిజ్ఞను రచించిన పైడిమర్రి వెంకట సుబ్బారావు గారి గురించి చాలా మందికి 2011సంవత్సరం వరకు తెలియదు. కొంతమంది రచయితలు, అభ్యుదయ వాదులు, స్వచ్ఛంద సంస్థల నిరంతర కృషి ఫలితంగా 2015-16 విద్యా సంవత్సరం నుంచి ఆయన పేరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లో ప్రతిజ్ఞ వద్ద ముద్రించడం ప్రారంభం అయిందదని అభ్యుదయ రచయితల సంఘం ఎన్ టి ఆర్ జిల్లా కార్యదర్శి రిపాక రఘునందన్ పేర్కొన్నారు. ప్రతిజ్ఞ అంటేనే పైడిమర్రి. పైడిమరి అంటే అనే ప్రతిజ్ఞ. ఇది జగమెరిగిన సత్యం. ప్రతిజ్ఞ ప్రభావం ప్రతి భారతీయ పౌరుని బాల్య దశలో కీలక పాత్ర నిర్వహిస్తూ వస్తుంది. మాతృభూమి పట్ల, గురువుల పట్ల, పౌరుల పట్ల మన కర్తవ్యం ఏమిటో ప్రతిజ్ఞ గుర్తు చేస్తుంది. దేశభక్తిని, నైతిక విలువలను మన మస్తిష్కాల్లో స్థిర నివాసం ఏర్పడేటట్లు చేసిన ప్రతిజ్ఞ పాత్ర ఎవరూ మర్చిపోరు. ప్రతి విద్యార్థి నడవడికలో ప్రతిజ్ఞ భూమిక సదాస్మరణీయం. అటువంటి ప్రాముఖ్యత కలిగిన ప్రతిజ్ఞను భావితరాలకు సైతం వారసత్వ సంపదగా అందించిన పైడిమర్రి వెంకట సుబ్బారావు 107 వ జయంతి సందర్భంగా ప్రాతఃస్మరణీయులని తెలిపారు. మహనీయుల జీవితాలను నేటితరం అధ్యయనం చేసి ప్రతిజ్ఞ ఉద్దేశాలను అవగాహన చేసుకుంటే ప్రజాస్వామ్య విలువలను, భిన్నత్వంలోని ఏకత్వమును కాపాడుకోవచ్చని అన్నారు. మనమంతా భారతీయులమని ఘనంగా ఎలుగెత్తి చాటడానికి ప్రతిజ్ఞ ఒకటి చాలు. భౌతిక జీవితానికి, నైతిక జీవితానికి మధ్య సంఘర్షణ ఏర్పడినప్పుడు నైతిక జీవితానికి ప్రాధాన్యత ఇవ్వమని ప్రతిజ్ఞ చెబుతుందని జాతీయ భావం, దేశభక్తి భావన అభివృద్ధి చెందటానికి ప్రతిజ్ఞ ఎంతగానో దోహదం చేస్తుంది. భారతీయులలో ఆత్మస్థైర్యం నింపే ఆయుధం, బాధ్యతలను గుర్తు చేసే మధుర జ్ఞాపకం ప్రతిజ్ఞ. దీనిని తూచా తప్పకుండా పాటిస్తే ఇంతకు మించిన దేశభక్తి మరొకటి ఉండదేమో. దేశం పట్ల పౌరుల బాధ్యతలను ప్రతిజ్ఞ తెలియజేసినంతగా మరొకటి ఉండదు కూడా. మాతృ భూమి పట్ల మనం అనుసరించాల్సిన విధానాలు, కర్తవ్యాలు, బాధ్యతలు మొదలైన వాటి గురించి వివరించేదే భారతదేశము నా మాతృభూమి ప్రతిజ్ఞ. ఎంతో మహోన్నతమైన, అనంతమైన, అమూల్యమైన భావ పదవీచికలను భారతదేశమంతా గుభాళిఃపజేసిన దేశభక్తుడు, సాధుస్వభావి పైడిమర్రి.

# కాంట్రాక్ట్ కార్మికులందరికీ రెగ్యులరైజ్ చెయ్యాలి

**టీ యన్ టీ యు సి .రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్**



ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్టు కార్మికులందరికీ చేస్తానని అదేవిధంగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిన తర్వాత ఇలా కొంతమందికే లబ్ధి చేస్తానని విధంగా తీర్మానం చేయడం కార్మికులను మోసం చేయడం సరికాదని టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ శుక్రవారం మీడియా సమావేశంలో తెలియజేశారు ఈ సందర్భంగా పరుచూరి ప్రసాద్ మాట్లాడుతూరాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగస్తులందరినీ మంత్రివర్గ సమావేశంలో 2014 జూన్ రెండో తారీకు వరకు ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసిన కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రమే పర్మినెంట్ చేస్తానని తీర్మానం చేయడం దుర్మార్గం అని. కొంతమందికే లబ్ధి చేసే విధంగా తీర్మానాలు చేయడం కార్మికులు మోసం చేయడం కాద అని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులుగా తర్వాత సాధించి సెలక్షన్ కమిటీ ద్వారా నియామకం పొందిన 34,000 మందికి పైగా క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నారు. కానీ ఈ జగన్ రెడ్డి వారి ఆశల మీద నీళ్లు చల్లాడు. వీళ్లే కాకుండా ప్రభుత్వ రంగంలో సుమారు లక్ష మంది పైగా కాంట్రాక్టు ఉద్యోగులు క్రమబద్ధీకరణ అర్హత జాబితాలోనే లేరని తేల్చేశారు? ఇది కార్మికులను వంచన చేయడం కాదా? అని అన్నారు. యూనివర్సిటీలో, సొసైటీలలో, తదితర సంస్థల్లో పనిచేస్తున్నను కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను అసలు ఈ ప్రభుత్వం పరిగణలకు కూడా తీసుకోవడం లేదు. కాబట్టి ఈ విధంగా కార్మికులను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్నికి తొందరలోనే కార్మిక లోకం బుద్ధి చెబుతుంది తెలియజేశారు.

## వైఎస్ భాస్కర్‌రెడ్డికి సీబీఐ కోర్టులో చుక్కెదురు..



ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్ భాస్కర్‌రెడ్డికి సీబీఐ కోర్టులో చుక్కెదురైంది. వివేకా హత్య కేసులో భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ ను సీబీఐ కోర్టు కొట్టిపారేసింది.. వైఎస్ సునీత, సీబీఐ వాదనలతో ఏకీభవించిన కోర్టు.. భాస్కర్‌రెడ్డికి బెయిల్‌ను నిరాకరించింది. కేసు దర్యాప్తు కీలక దశలో ఉన్నప్పుడు బెయిల్ మంజూరు చేయలేమని కోర్టు తెలిపింది. వివేకా హత్యకు జరిగిన కుట్రలో భాస్కర్‌రెడ్డి పాత్ర ఉందని సీబీఐ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భాస్కర్‌రెడ్డికి బెయిల్ మంజూరు చేస్తే జరిగే పరిణామాలను స్పష్టంగా కోర్టుకు వివరించారు. దీంతో సీబీఐ, సునీత వాదనలలో మెరిట్స్ ఉండటంతో బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది నాంపల్లి సీబీఐ కోర్టు..

# ఆంగ్ల పరిభాష అవసరం ఎంతో ఉంది

**అమెరికన్ ఇంగ్లీష్ శైలి భవిష్యత్తు దోహదకారి**
**మాతృభాషతో పాటూ పట్టు అవసరం**
**లెగ్జిగ్రాఫర్-విఎస్డి తెలుగు ఇంగ్లీష్ డిక్షనరీ రచయిత సనపల జీవన్ కుమార్**



విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: : ఆంగ్ల పరిభాష అవసరం ఎంతో ఉందని లెగ్జిగ్రాఫర్-విఎస్డి తెలుగు ఇంగ్లీష్ డిక్షనరీ రచయిత సనపల జీవన్ కుమార్ పేర్కొన్నారు. 36 ఏళ్లుగ నడుస్తున్న సాంస్కృతిక సంస్థ తన్మయి క్రియేటివ్స్ గురువారం ద్వారకా నగర్ పౌరగ్రంధాలయంలో రెండు రోజుల అమెరికన్ ఇంగ్లీష్ శైలిలో ఉచిత శిక్షణ కార్యక్రమంను చేపట్టింది. ఈ సందర్భంగ జీవన్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు దోహదకారి అమెరికన్ ఇంగ్లీష్ అనీ చెప్పారు. మాతృభాషతో పాటూ ఆంగ్లంలో పట్టు అవసరం ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగ అమెరికన్ ఇంగ్లీష్ శైలి , గురి, వినియోగం, ఆంగ్లంకు - అమెరికన్ ఇంగ్లీష్ కు సంబంధించిన కొన్ని పదాలు పలికి సంభాషించడం, వాఖ్య నిర్మాణాలు శోదాహరణంగ వివరించారు. సనాతన ధర్మం, మొండిఘటం, పెళ్లి చూపులు, కొబ్బరి బొండం వంటి రోజు వారి వినియోగ పదాలు, వాటికి అనుబంధ పదాలను ఆంగ్ల వెర్షన్, కోమాలిమ్ వంటి ఆంగ్లపదాల రీతులు ప్రస్థావించి విశదీకరించారు. తన్మయి క్రియేటివ్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, అక్షరసారధి బిఎస్ చంద్రశేఖర్ స్వాగత ఉపన్యాసం చేసిన కార్యక్రమంలో సీనియర్ క్రీడా జర్నలిస్టు, పర్వతారోహకులు నాగనబోయిన నాగేశ్వరరావు, తన్మయి క్రియేటివ్స్ కార్యదర్శి సీహెచ్వి సత్యనారాయణ, కొణతాల రాజులు మాట్లాడారు. కార్యక్రమ సమన్వయకర్త బాదంగీర్ సాయి మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష, అమెరికన్ శైలిలో కూడిన సీనియర్ జర్నలిస్టు, లెగ్జిగ్రాఫర్ గ జీవన్ కుమార్ ప్రసంగం అత్యంత ఉపయుక్తం కాగలదన్నారు.

# సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ తెస్తామని సీఎం హామీ ఇచ్చారు: వెంకట్రామిరెడ్డి



తాడేపల్లి: ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ ఎన్జీవో నేతలు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని శుక్రవారం కలిశారు. ఉద్యోగ సంఘాల నేతల్లో ఏపీ ఉద్యోగ ఐకాస అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, శివారెడ్డి, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, తదితరులు ఉన్నారు..అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు కాంట్రిబ్యూషన్ లేని ఫించను ఇవ్వాలని సీఎంను కోరామని వెల్లడించారు. దీనిపై సీఎం స్పందిస్తూ కాంట్రిబ్యూషన్ లేని విధానం భారమవుతుందన్నారని చెప్పారన్నారు.ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరణకు మంత్రులు, సీఎస్ కృషి చేశారని ఏపీ ఉద్యోగ ఐకాస అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు కొనియాడారు. కేబినెట్‌లో 12వ పీఆర్సీ ప్రకటన, ఉద్యోగుల బకాయిలను 36 విడతల్లో ఇచ్చేలా చర్యలు, అన్ని జిల్లాల్లో ఒకే హెచ్‌ఆర్‌ఏ ఇచ్చినందుకు సీఎంకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం ఉద్యోగులకు కల్పిస్తున్న సదుపాయాలను స్వాగతిస్తున్నామని బండి శ్రీనివాస్ తెలిపారు. జీపీఎస్‌లో ఉద్యోగికి నష్టం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అని సీఎం తెలిపారన్నారు.సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ తెస్తామని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. ఓపీఎస్‌తో సమానంగా లబ్ధి కలిగించేలా జీపీఎస్‌ను తీసుకొచ్చారన్నారు. "జీపీఎస్‌తో నష్టం ఉండదని, ఉద్యోగులకు మేలు జరుగుతుందని సీఎం చెప్పారు. జీపీఎస్.. దేశానికి రోల్ మోడల్‌గా ఉంటుందన్నారు. ఉద్యోగులు రిటైర్ అయ్యాక భద్రత కల్పించేలా జీపీఎస్ తెచ్చామని చెప్పారు. జీపీఎస్ తీసుకువచ్చిన సీఎంకు ధన్యావాదాలు తెలిపాం" అని వెల్లడించారు..

# జగనన్న ప్రభుత్వంలో మహిళల ఆర్థిక అభ్యున్నతికి చేయూత: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతిఒక్క పథకం ఆడపడుచుల జీవితాలలో పండుగ వాతావరణం తీసుకొస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 26వ డివిజన్లో శుక్రవారం వైఎస్సార్ చేయూత, కాపునేస్తం లబ్ధిదారులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో తామంతా సంతోషంగా ఉన్నట్లు ఈ సందర్భంగా అక్కచెల్లెమ్మలు ఎమ్మెల్యేకు వివరించారు. సీఎం జగనన్న ఏ పథకం ప్రారంభించాలన్నా, మహిళల కళ్లల్లో ఆనందం చూడాలనే ఉద్దేశంతోనే చేపడతారని మల్లాది విష్ణు తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా మహిళలకు గౌరవం పెరగాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా సెంట్రల్ని యోజకవర్గంలోని 10,875 మంది ఆడపడుచులకు మూడు విడతలలో రూ. 43 కోట్ల 38 లక్షల లబ్ధి చేకూర్చగా.. సచివాలయ పరిధిలో 97 మంది ఖాతాలలో రూ.54 లక్షల 56 వేల 250 జమ చేసినట్లు పేర్కొన్నారు. కాపునేస్తం ద్వారా నియోజకవర్గంలో 1,956 మందికి రూ. 8 కోట్ల 53 లక్షల లబ్ధి జరగగా.. సచివాలయ పరిధిలో 38 మందికి రూ.11.40 లక్షల మేలు చేకూరిందన్నారు. ఈ సాయంతో కూరగాయలు, పచ్చళ్లు, టిఫిన్స్, పాల వ్యాపారం, చీరలు, బొమ్మలు, బట్టలు, కిరాణా వంటి వ్యాపారాలు ప్రారంభించినట్లు అక్కచెల్లెమ్మలు చెప్పడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. వ్యాపార రంగంలో ఒక్కసారి మనం పెట్టే పెట్టుబడి.. మన కుటుంబానికి రోజువారీ ఆదాయాన్ని సంపాదించి పెడుతుందని మల్లాది విష్ణు అన్నారు. అలాగే సచివాలయ పరిధిలో 260 మంది ఆడపడుచులకు ఇంటి పట్టాలు మంజూరు చేసినట్లు తెలియజేశారు. వీటితో పాటు ఆసరా, సున్నావడ్డీ, అమ్మఒడి, ఈబీసీ నేస్తం వంటి పథకాల ద్వారా నిజమైన మహిళా సాధికారితకు, ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం దారులు పరుస్తోందని మల్లాది విష్ణు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న సాయాన్ని తమ ఆర్థిక పురోభివృద్ధికి వినియోగించుకుని ముందుకు సాగాలని.. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని నిండు మనసుతో దీవించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీడీఓ జగదీశ్వరి, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి అంగిరేకుల నాగేశ్వరరావు గొల్లభామ, కోఆర్డినేటర్ కోలా నాగాంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు, లబ్ధిదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# రైస్ కార్డు దరఖాస్తుకు అవకాశం: డీఎస్ఓ మోహన్ బాబు పౌరసరఫరాల శాఖ

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ. నూతనంగా బాధ్యతలు చేపట్టిన .పౌరసరఫరాల శాఖ అధికారి డిఎస్ఓ మోహన్ బాబు. ఓ పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజానీకానికి తెలియచేస్తుంది. రేషన్ కార్డులు విషయంలో. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని . అర్హత కలిగిన వారందరూవినియోగించుకోవాలని. రేషన్ కార్డులో. మీకు ఏదైనా ఇబ్బంది కలిగిన. అలాగే ఏదైనా సమస్య ఉన్న ఎడల. సంబంధిత . పౌర సరఫరాల శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని. వారు తెలిపారు ..వివిధ కారణాలతో.. రైస్ (బియ్యం) కార్డు తొలగించబడిన వారికి, అలాగే రైస్ కార్డులో పేర్లు లేని వారిని కార్డులో చేర్చడం, ఒంటరి వ్యక్తులకు కొత్తగా రైస్ కార్డులకు దరఖాస్తు చేసుకునే అవకాశం సచివాలయాల్లో కల్పించడమైనది. ఏడాదిలో కేవలం రెండుసార్లు మాత్రమే అవకాశంకల్పించబడుతుంది. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. మరిన్ని వివరాలకు మీ సమీపంలోని గ్రామ లేదా వార్డు సచివాలయాన్ని సంప్రదించండి




**స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ మరియు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్య రావు ని గుంటూరు పార్స్ ఆఫీస్ నందు ఘనంగా సన్మానించినారు. ప్రధానంగా మాస్టర్ కి టీవీ లోషేర్స్ కల్పించి అనేక మందిని ఛానల్ నందు భాగస్వాములు చేసి బహుజనుల అభ్యున్నతికి ముందుకు వెళుతున్న డాక్టర్ కటికల శివ భాగ్య రావుని శాలువ ,పూల బొకేతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ రవికుమార్ గుంటూరు ఇన్చార్జి షేక్ కమర్జహాన్ గురజాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.**

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ డాక్టర్ పరమశివన్...



తిరుపతి (ప్రజాపాలన ప్రతినిధి): భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తిరుపతి రేణిగుంట మండలం కరకంబాడి ప్రభుత్వ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో ఆవిష్కరించారు మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ పరమశివన్.అదేవిధంగా స్థానిక డి ఈ ఒ ఎ పి జె అబ్దుల్ కలామ్ విగ్రహాన్ని, స్వామి వివేకానంద విగ్రహాన్ని స్కూలు ఆవరణలో ప్రతిష్టించడం జరిగింది. అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఈ ఎన్ టి సర్జన్ డాక్టర్ డి.విద్యాసాగర్ బహూకరించారు. స్కూల్ హెడ్ మాస్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సుమారు ఒక కోటి రూపాయలు తో స్కూల్ ను అభివృధి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జె.కోమలేశ్వరి, కె.త్యాగరాజు, సంగీతం సుబ్రమణ్యం, డి.రఘురామ్ చరణ్ , కుసుమ కుమారి, పాల్గొన్నారు.

# బాలినేనికి ఘన స్వాగతం పలికిన దారపనేని



కనిగిరి ప్రజాపాలన ప్రతినిధి: : ప్రకాశం జిల్లా వైసీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం కనిగిరి వచ్చిన సందర్భముగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఘనంగా స్వాగతం పలికి, దుశ్శాలువతో సన్మానించారు. కనిగిరి మాజీ జెడ్పిటిసి, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సరిత ప్రసాద్ రెడ్డి (బన్నీ) మోకాలికి శస్త్ర చికిత్స చేసుకున్న సందర్భంగా పరామర్శించడానికి కనిగిరి వచ్చిన బాలినేని కి పలువురు ప్రముఖులు బన్నీ నివాసంలో ఘన స్వాగతం పలికారు. కనిగిరి శాసనసభ్యులు బొర్రా మధుసూదన్ యాదవ్, కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎస్ మోహన్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పులి శాంతి, హెచ్ఎం పాడు జడ్పీటీసీ దద్దాల నారాయణ, వెలిగండ్ల జడ్పిటిసి జి తిరుపతిరెడ్డి, పి సి పల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సింగిల్ విండో చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు లింకన్, పలువురు సర్పంచులు వైసీపీ నాయకులు బాలినేని ని ఘనంగా సన్మానించారు.

## ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టులోకి మార్చి ఉద్యోగ భద్రత కల్పించాలి

తాడేపల్లి:ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలు ఈరోజు ఏపీజిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకటరామి రెడ్డి ని తాడేపల్లి లోని ఆయన ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ దళిత ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవ పాల్ కలిసి ఆరోగ్య మిత్రుల యొక్క సమస్యలను ఆయనకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారికి ఆరోగ్య మిత్రుల యొక్క సమస్య గురించి వివరించడం జరిగిందని, మరియు ముఖ్యమంత్రి గారి సలహాదారుడు ధనుంజయ రెడ్డి కి ఆరోగ్య మిత్రాలను కాంట్రాక్టు విధానంలోకి తీసుకోవాలని, వారికి జీతాలు పెంచాలని, క్యాడర్ కల్పించాలని తదితర సమస్యల గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగిందని, మరల నేను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, ఆరోగ్య మిత్రాలను కాంట్రాక్టు విధానం లోకి తీసుకునే విధంగా చేయటం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది.

# ఎన్టీఆర్ "దేవర" పై లేటెస్ట్ అప్డేట్.!

ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తో భారీ పాన్ ఇండియా సినిమా "దేవర" చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ కి సెన్సేషనల్ రెస్పాన్స్ కూడా రాగ మేకర్స్ అయితే పర్ఫెక్ట్ ప్లానింగ్ తో సినిమా షూట్ ని శరవేగంగా కంప్లీట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా షూట్ పై లేటెస్ట్ అప్డేట్ అయితే తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ భారీ షెడ్యూల్ అయితే ఇప్పుడు స్టార్ట్ అయ్యిందట. ఇక ఈ షెడ్యూల్ యాక్షన్ షెడ్యూల్ కాగా ఇందులో ఎన్టీఆర్ సహా బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై అయితే కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్టుగా తెలుస్తుంది. ఇప్పటికీ ఈ సినిమా యాక్షన్ సీక్వెన్స్ లను హాలీవుడ్ లెవెల్లో తెరకెక్కిస్తున్నట్టుగా మేకర్స్ తెలిపారు. ఇప్పుడు అలాగే ఓ స్టన్నింగ్ సీక్వెన్స్ ని అయితే డిజైన్ చేశారట. ఇక ఈ చిత్రానికి అయితే అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ సహా యువసుధ ఆర్ట్స్ వారు భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు.




# సినిమాని ఆదరించాలంటే కంటెంట్ ఉండాలి కదా..!

సినిమా కంటెంట్ బాగుండాలి కానీ ఆదరించడంలో దక్షిణాది ప్రేక్షకులు ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారు. సినిమా నచ్చితే చూస్తారు. నచ్చకుంటే విమర్శిస్తారు. అది మన హీరో అయినా పక్క ఇండస్ట్రీ హీరో అయినా సరే. మన భాష కాదు అని ఏనాడూ పక్కన పెట్టం. ఇలాంటివి ఎక్కువగా ఉత్తరాది ప్రేక్షకులే చేస్తారు. దక్షిణాది సినిమాలను వారు చాలా సందర్భాల్లో తక్కువ చేశారు. అలాంటిది బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ తాజాగా చేసిన కామెంట్స్ మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లతో కూడా అలరిస్తున్నారు. ఇటీవల ప్రసారమైన 'ఫార్జీ' వెబ్ సిరీస్తో మంచి పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం బ్లడ్ డాడీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యారు. ఈ మూవీ రిలీజ్ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చేసిన స్టేట్మెంట్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. తమ బాలీవుడ్ ప్రేక్షకులు అన్ని భాషల చిత్రాలను ఆదర్శిస్తున్నారని ఆయన అన్నారు. హిందీ ప్రేక్షకులు మీ చిత్రాలను ఆదరించినట్లే తెలుగు తమిళం కన్నడ మలయాళ ప్రేక్షకులు కూడా హిందీ సినిమాలను ఆదరించాలని ఆయన కోరడం గమనార్హం. అప్పుడే భారతీయ సినిమా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొనడం గమనార్హం. అంతేకాకుండా ప్రేక్షకులు సినిమా విషయంలో చాలా ఓపెన్ గా ఉ:డాలని అన్ని వర్గాల అన్ని భాషల సినిమాలను ఆదర్శించాలని అన్నారు. ఆయన చెప్పిన మాటలు బాగున్నాయి. అందరూ అన్ని వర్గాల సినిమాలను ఆదరించాలి. కానీ దక్షిణాది ప్రేక్షకులు హిందీ సినిమాలను ఆదరించడం లేదు అనడం మాత్రం కరెక్ట్ కాదు. దక్షిణాది ప్రేక్షకులు బాలీవుడ్ చిత్రాలను ఆదరించకపోతే షోలే దిల్వాలే



దుల్హానియా లే జాయేంగే 3 ఇడియట్స్ వంటి బ్లాక్బస్టర్లు వచ్చేవా? అంతెందుకు మొన్నటికి మొన్న విడుదలైన పఠాన్ అన్ని కోట్లు రాబట్టగలిగేదా అనే ప్రశ్నలు వినపడుతున్నాయి. అంతెందుకు షాహిద్ కపూర్ కబీర్ సింగ్ సినిమా తెలుగు సినిమాకి రీమేక్ అయినప్పటికీ దక్షిణాదిన కూడా బాగానే క్లిక్ అయ్యింది. భాషతో సంబంధం లేకుండా మంచి కంటెంట్ ఉన్న సినిమాలన్నింటినీ ప్రేక్షకులు ఆదర్శిస్తున్నారు.

సరిగా లేని సినిమాలను మాత్రం ఎవరూ చూడటానికి ఇష్టపడటం లేదు. నిజంగా బాలీవుడ్ సినిమాలో కంటెంట్ ఉంటే స్పెషల్ గా చూడమని చెప్పాల్సిన అవసరం లేదనే కామెంట్స్ వినపడుతున్నాయి.

# రణబీర్ కపూర్ "యానిమల్" వాయిదా పడనుందా?




టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన బాలీవుడ్ మూవీ యానిమల్ ఆగస్ట్ 11, 2023 న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే, సన్నీ డియోల్ మరియు అమీషా పటేల్ నటించిన గదర్ 2: ది కథా కంటిన్యూస్ తో క్లాష్ జరగకుండా ఉండటానికి సినిమా వాయిదా వేసే అవకాశం ఉందని సోషల్ మీడియాలో పుకార్లు వ్యాపించాయి. టీ – సిరీస్ యానిమల్ చిత్రం విడుదలను వాయిదా వేయాలని ఆలోచిస్తున్నట్లు ఈ నివేదికలు సూచిస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండగా, అనిల్ కపూర్, బాబీ డియోల్ మరియు ఇతరులు ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. దీనిని టి సిరీస్ మరియు భద్రకాళి ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నాయి. తెలుగుతో సహా ప్రధాన భారతీయ భాషలలో విడుదల చేయనున్నారు మేకర్స్.

# కాబోయే మెగా కోడలు లావణ్య త్రిపాఠి బ్యాక్ గ్రౌండ్!

మెగా వారసుడు వరుణ్ తేజ్– నటి లావణ్య త్రిపాఠి వివాహ బంధంతో ఒకటి కాబోతున్న సంగతి తెలిసిందే. కొన్నేళ్ల ప్రేమకు పెళ్లితో ఫుల్ స్టాప్ పెడుతున్నారు. ఇరు కుటుంబాలు మద్దతు తెలపడంతోనే వివాహానికి సిద్ధమయ్యారు. మరికొన్ని గంటల్లో వివాహ తేదీ కూడా బయటకు రాబోతుంది. అంగరంగ వైభంగా మెగా వారసుడి వివాహం జరగనుంది. వరుణ్ – లావణ్య తో ప్రేమలో పడ్డాడు అన్న విషయం ఈ మద్యనే వెలుగులోకి వచ్చింది. గతంలో ఇద్దరు కలిసి 'మిస్టర్'..'అంతరిక్షం' సినిమాల్లో నటించారు. అప్పుడే స్నేహం మొదలైంది. అది కాస్త ప్రేమగా మారి పెళ్లి వరకూ దారి తీసింది. మరి మెగా వారసుడికి కాబోతున్న వధువు బ్యాక్ గ్రౌండ్ ఏంటి? తల్లిదండ్రులు ఏం చేస్తారు. తోబుట్టువులు ఎంతమంది? లావణ్య బర్త్ ప్లేస్ ఎక్కడ? వంటి వివరాల్లోకి వెళ్తే..లావణ్య త్రిపాఠి ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో జన్మించింది. ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో పెరిగింది. ఆమె తండ్రి హైకోర్టు న్యాయవాది. తల్లి ఉపాధ్యాయినిగా పదవీ విరమణ చేసింది. ఆమెకు ఒక చెల్లెలు. ఒక తమ్ముడు ఉన్నారు. మార్షల్స్ స్కూల్ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత ఆమె ముంబైకి వెళ్ళి రిషి దయారాం నేషనల్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో పట్టా పుచ్చుకుంది. ఆమెకు చిన్నప్పటి నుంచీ గ్లామర్ పరిశ్రమలో ప్రవేశించాలని ఉండేది. కానీ తండ్రి కోరిక మేరకు చదువు పూర్తి చేసి తరువాత మోడలింగ్ లో టీవీ కార్యక్రమాల్లోకి ప్రవేశించింది. 2006 లో ఆమె మిస్ ఉత్తరాఖండ్ కిరీటం గెలుచుకుంది. ఆ తర్వాత కొన్నాళ్ల పాటు చదువుకొన సాగించింది. 2012లో 'అందాల రాక్షసి' సినిమాతో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా మంచి విజయంతో ఆమెకి నటిగా మంచి పేరొచ్చింది.



'భలే భలే మగాడివోయ్'..'సొగ్గాడే చిన్ని నాయనా'.. 'శ్రీరస్తు శుభమస్తు' లాంటి విజయాలు అందుకుంది. ఇవిగాక చాలా సినిమాలు చేసింది. కానీ అవేవి పెద్దగా హిట్ అవ్వలేదు. కొన్ని లేడీ ఓరియేంటెడ్ ప్రయత్నాలు చేసింది. అవి ఆశించిన ఫలితాలివ్వలేదు. కెరీర్ ప్రారంభమై దశాబ్దం దాటినా లావణ్య స్టార్ హీరోయిన్ల లీగ్లో మాత్రం చేరలేకపోయింది. అవకాశాలైతే వచ్చాయి గానీ స్టార్ హీరోయిన్ల సరసన మాత్రం స్థానం దక్కలేదు.

# ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసిన "కస్టడీ".!




అక్కినేని యంగ్ హీరో అక్కినేని నాగ చైతన్య హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కృతి సనన్ హీరోయిన్ గా దర్శకుడు వెంకట్ ప్రభు తెరకెక్కించిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం "కస్టడీ". తెలుగు సహా తమిళ్ లో కూడా ఏకకాలంలో తెరకెక్కి రిలీజ్ అయ్యిన ఈ చిత్రం అయితే రెండు భాషల్లో కూడా పెద్దగా హిట్ అవ్వలేదు. ఇక దీనితో ఈ సినిమా ఓటిటి రిలీజ్ కోసం ఎదురు చూసిన ఆడియెన్స్ కి అయితే ఫైనల్ గా ఆ బిగ్ డే వచ్చేసింది. ఈ చిత్రం ఈరోజు నుంచి అయితే అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కి అవుతుంది. ఒరిజినల్ తెలుగు. తమిళ్ సహా మలయాళ కన్నడ భాషల్లో డబ్ అయ్యి అయితే మొత్తం నాలుగు భాషల్లో ఈ చిత్రం ఇపుడు అందుబాటులోకి వచ్చేసింది. ఇక ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించగా అరవింద స్వామి, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

# ఆది పురుష్ టీం భలే అమ్మేస్తోందే!

ప్రభాస్ హీరోగా... కృతి సనన్ హీరోయిన్ గా తానాజీ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వంలో ఆది పురుష్ అనే సినిమా తెరకెక్కిన సంగతి తెలిసిందే. గతంలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడుతూ ఎట్టకేలకు ఈనెల 16వ తేదీన విడుదల అయ్యేందుకు సిద్ధమవుతోంది. తెలుగు సహా తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమాని మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా.... ఈ సినిమాపై పాజిటివిటి క్రియేట్ చేసేందుకు... మరో ప్లానింగ్ వేశారని బాలీవుడ్ వర్గాల్లో చర్చ వినిపిస్తోంది. ఎందుకంటే కార్తికేయ టు కాశ్మీర్ ఫైల్స్ వంటి సినిమాలతో పాన్ ఇండియా లెవెల్లో సినిమాలు నిర్మిస్తున్న అభిషేక అగర్వాల్ ఇప్పటికే అనాధలు స్కూల్



పిల్లల కోసం పదివేల ఆదిపురుష్ సినిమా టికెట్లను ఇస్తామని ప్రకటించాడుఇప్పుడు ఆసక్తికరంగా బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ తాను కూడా పదివేల టికెట్లను అనాధ పిల్లల కోసం స్పాన్సర్ చేయడానికి సిద్ధమైనట్లుగా తెలుస్తుంది. ఆయన మాత్రమే కాదు టాలీవుడ్ యంగ్ హీరో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సైతం పదివేల టికెట్లను స్పాన్సర్ చేసేందుకు సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. రణబీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రానికి నిర్మాత భూషణ్ కుమార్. ఆది పురుష్ నిర్మాతల్లో భూషణ్ కుమార్ ఒకరు. ఈ 10000 15000 టిక్కెట్లను టీ–సిరీస్కు చెందిన భూషణ్ కుమార్ తమ స్నేహితులు నటీనటుల పేర్లతో కొంటున్నారని తెలుస్తుంది. ఈ 10000 టిక్కెట్లను భూషణ్ కుమార్ స్వయంగా కొంటారని వాటిని రణబీర్ కొనుగోలు చేసినట్లుగా ప్రచారం చేసి పిల్లలకు పంచుతున్నాడని ఆరోపణలు వినిపస్తున్నాయి. మరి ఆదిపురుష బాక్సాఫీస్ వద్ద బ్లాక్బస్టర్గా నిలవడానికి ఈ దాతృత్వ హావభావాలు సహాయపడతాయో లేదో వేచి చూడాలి. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్ జూన్ 16న థియేటర్లలో విడుదలవుతుండగా... రాముడిగా ప్రభాస్ సీతగా కృతి సనన్ నటించింది. రావణుడు గా సైఫ్ అలీ ఖాన్ నటించాడు. మొత్తం మీద ఆది పురుష సినిమా కొత్త రికార్డులు సెట్ చేయడానికి రంగం సిద్ధమైనట్లుగానే కనిపిస్తోంది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com